జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

రంగారెడ్డి | గురువారం, 13 మార్చి 2025 | సంపుటి : 15 | సంచిక : 191 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# ఉమెన్ ఎంపవర్‌మెంట్
## మహిళాసాధికారిత టీడీపీ పేటెంట్



- ఎన్టీఆర్ నుంచే మహిళా సంక్షేమానికి పెద్దపీట
- విద్యాఉద్యోగాల్లో 33శాతం రిజర్వేషన్లు మా ఘనతే
- తల్లికి, చెల్లికి ఆస్తులను పంచి ఇవ్వని వ్యక్తి పాలన చేశాడు
- డీలిమిటేషన్‌తో 75మంది మహిళలకు అసెంబ్లీలో చోటు
- మహిళా సాధికారతపై అసెంబ్లీలో సిఎం చంద్రబాబు



అమరావతి,మార్చి12(ప్రజాజ్యోతి): తమ ప్రభుత్వంలో ఏ కార్యక్రమం చేపట్టినా మహిళలను దృష్టిలో పెట్టుకునే చేశామని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. శాసనసభలో మహిళా సాధికారితపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. ఓవైపు మహిళా దినోత్సవం జరుపుకుంటున్న సమయంలోనే మహిళల పట్ల వివక్షత చూపడం జరుగుతోందన్నారు. ఎన్టీఆర్ టీడీపీ పెట్టినప్పటి నుంచి ఉమెన్ ఎంపవర్‌మెంట్‌కు కృషి చేశారని గుర్తుచేశారు. మహిళా సాధికారిత కోసం నిన్న, నేడు, రేపు టీడీపీ పనిచేస్తుందని స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ సిద్ధాంతం జండర్ ఈక్విటీ ద్వారా ఆడవారికి సమాన అవకాశాలు కల్పించడమని తెలిపారు. మహిళా సాధికారతను మాటల్లో చెప్పడం కాదని.. చేతల్లో చేసి చూపించాలన్నారు. తెదేపాతోనే మహిళా సాధికారత ప్రారంభమైందని చెప్పారు. మహిళలకు మిగతా 2లో..

## రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన జగన్

**మెడికల్ కాలేజీలు మంజూరు చేసిన పూర్తి చేయలే**
**కేంద్రం రుణం, గ్రాంట్ల రూపంలో 4900 కోట్లు మంజూరు**
**జగన్ చేతకానితనం రుజువయ్యిందన్న మంత్రి సత్యకుమార్**

అమరావతి,మార్చి12(ప్రజాజ్యోతి): రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన అప్పుల రెడ్డి వైఎస్ జగన్.. రాష్ట్ర వైద్య విద్యను కూడా భ్రష్టు పట్టించారంటూ మంత్రి సత్యకుమార్ యాదవ్ మండిపడ్డారు. జగన్ ఇప్పుడు మొసలి కన్నీరు కార్చడం హాస్యాస్పదంగా ఉందన్నారు. మోదీ ప్రభుత్వం ఏపీకి 17 మెడికల్ కాలేజీలను మంజూరు చేసి, గ్రాంట్లు, రుణ రూపంలో రూ. 4900 కోట్లిచ్చిందన్నారు. చేతకాని నాటి సీఎం జగన్ పులివెందులతో సహా, ఒక్క కాలేజీకి కూడా కావలసిన వసతులు పూర్తి చెయ్యలేదన్నారు. ఈ మేరకుమాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ విమర్శలు గుప్పించారు. జగన్‌ను అప్పుల రెడ్డి అని సంభోదిస్తూ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా నిప్పులు చెరిగారు ఏపీ మంత్రి. ఖర్చు పెట్టాల్సిన మొత్తం రూ. 8,480 కోట్లలో కేవలం 15? మాత్రమే నాలుగేళ్లలో ఖర్చు చేశారని తెలిపారు. మిగిలిన నిధుల్ని జగన్ దారి మళ్లించారని ఆరోపించారు. దాని కారణంగా రాష్ట్రం 2500 మెడికల్ సీట్లు మూల్యంగా చెల్లించాల్సి వచ్చిందన్నారు. ఽూష్ట్రంలో పేద విద్యార్థులకు వైద్య మిగతా 2లో..



# కోటరీ గుప్పిట్లో జగన్
## అందుకే బయటకు రాక తప్పలేదు
## మాజీ ఎంపి విజయసాయి రెడ్డి
## కాకినాడపోర్టుపై సిఐడి విచారణకు హాజరు

అమరావతి,మార్చి12(ప్రజాజ్యోతి): జగన్ చుట్టూ కోటరీ ఉందని.. ఆ కోటరీ వల్లే ఆయనకు తాను దూరమైనట్లు మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి అన్నారు. జగన్ మనసులో స్థానం లేదని తెలిశాక తన మనసు విరిగిపోయిందన్నారు. అందుకే పార్టీ నుంచి వెళ్లిపోతున్నానని జగన్‌కు చెప్పినట్లు సాయిరెడ్డి పేర్కొన్నారు. కాకినాడ పోర్టు అక్రమాల కేసులో సీఐడీ విచారణ ముగిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. 'కోటరీ నుంచి బయటపడితేనే జగన్‌కు భవిష్యత్తు ఉంటుంది. జగన్ చుట్టూ కొందరు నేతలు కోటరీగా ఏర్పడ్డారు. జగన్‌ను కలవాలంటే ఈ కోటరీకి లాభం చేకూర్చాలి. నాయకుడు అనేవాడు చెప్పుడు మాటలు నమ్మకూడదు' అని వ్యాఖ్యలు చేశారు. 'కాకినాడ పోర్టులో వ్యాపారం చేశారా? లేదా? అన్న విషయం తనకుకు తెలియదని సీఐడీ విచారణలో చెప్పానని అన్నారు. . గతంలో సీబీఐ, ఈడీ కేసుల్లో జేడీ లక్ష్మీనారాయణ నన్ను ఏ2గా చేర్చారు. ఇప్పుడు కాకినాడ పోర్టు కేసులో కూడా ఏ2 ఉంచారు. అంతే తప్ప నేను చేసిందేమీ లేదు. ఈ కేసు రిజిస్టర్ అయినప్పుడు వైసీపీలోనే ఉన్నాను. అప్పుడు నాకు పూర్తి వివరాలు తెలియవని అన్నారు. జగన్‌మోహన్‌రెడ్డిని కేసు నుంచి పక్కకు తప్పించడానికి మీరూ, విక్రాంత్‌రెడ్డి ప్రయత్నం చేస్తున్నారా' అని అడిగారు. అవన్నీ నాకు తెలియవని చెప్పాను. నేను ఒక్కటే చెబుతున్నా, మా అల్లుడు శరత్ చంద్రారెడ్డి మిగతా 2లో..

## పాక్‌లో రైలు హైజాక్ కేసు
### 30మంది మిలిటెంట్లను హతమార్చిన బలగాలు



లాహోర్,మార్చి12(ప్రజాజ్యోతి): పాకిస్థాన్‌లో రైలు హైజాక్ ఘటనలో బలోచ్ వేర్పాటువాదుల చెర నుంచి దాదాపు 190 మంది ప్రయాణికులను భద్రతాబలగాలు రక్షించాయి. అలాగే 30 మంది మిలిటెంట్లను మట్టుపెట్టాయని స్థానిక వార్తా సంస్థలు పేర్కొన్నాయి. అయితే మిలిటెంట్లు ఐదు వేర్వేరు ప్రాంతాల్లో 200 మందిని బంధించినట్లు పాకిస్థాన్ ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. బలోచిస్థాన్ ప్రావిన్సులోని పర్వతప్రాంతమైన క్వెట్టా నుంచి ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్సులోని పెషావర్‌కు జాఫర్ ఎక్స్‌ప్రెస్ (ఏజౌజీస ఇలూసiబబ) వెళ్తున్న సమయంలో ఈ హైజాక్ ఘటన చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. రైల్లోని తొమ్మిది బోగీల్లో 400 మంది ప్రయాణికులున్నారు. అలాగే రైల్లో ఉన్న బలోచ్ మిలిటెంట్లు చిన్న బృందాలుగా విడిపోయి ఉండటంతో.. ఆపరేషన్ కష్టతరంగా మారినట్లు భద్రతా వర్గాలు చెబుతున్నాయి. ఇదిలా ఉంటే.. బలోచ్ తిరుగుబాటుదారులు అఎ÷–గానిస్థాన్‌లోని తమ కీలక నేతతో సంప్రదింపులు జరుపుతున్నట్లు పాకిస్థాన్ అంతర్గత వ్యవహారాల సహాయ మంత్రి వెల్లడించారు. హైజాక్‌లో మొత్తం 70 నుంచి 80 మంది వేర్పాటువాదులు పాల్గొన్నారంటూ మీడియాతో మాట్లాడారు. ఈ ఘటన నేపథ్యంలో బలోచిస్థాన్‌కు రాకపోకలు సాగించే అన్ని రైళ్లను ప్రభుత్వం తాత్కాలికంగా నిలిపివేసింది. సైన్యం కిడ్నాప్ చేసిన రాజకీయ ఖైదీలు, ఉద్యమకారులు, అదృశ్యమైన వ్యక్తులను 48 గంటల్లోగా విడిచిపెట్టాలని బలోచ్ లిబరేషన్ ఆర్మీ డిమాండ్ చేస్తోంది. లేకపోతే తమ బందీలుగా ఉన్న వారిని చంపేస్తామని బెదిరిస్తోంది. అంతేకాదు.. రైలును కూడా ధ్వంసం చేస్తామని చెబుతోంది.

# ప్రభుత్వ విద్యారంగం తీరు అధ్వాన్నం
## ప్రైవేటు రంగంతో పోటీపడలేక పోతున్నారు

- విద్యారంగానికి పెద్దపీట వేస్తున్నాం
- లెక్చరర్లు కళాశాలను తీర్చిదిద్దాలి
- గత పాలనలో నిరుద్యోగ సమస్య తీవ్రం
- అధికారంలోకి రాగానే 55 రోజుల్లో నియామకాలు
- ఉద్యోగ నియామకపత్రాలు అందించిన సీఎం రేవంత్

హైదరాబాద్,మార్చి12(ప్రజాజ్యోతి): తెలంగాణలోని ఇంటర్ కాలేజీలను గొప్పగా తీర్చి దిద్దాల్సిన బాధ్యత జూనియర్ లెక్చరర్ల మీద ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తమ ప్రభుత్వం విద్యారంగానికి పెద్ద పీట వేస్తున్నట్టు తెలిపారు. గత ప్రభుత్వంతో పోలిస్తే తమ ప్రభుత్వం ఉద్యోగ నియామకాలు వేగంగా చేపట్టిందన్నారు. గత ప్రభుత్వం సాగదీసి నిరుద్యోగుల ఆత్మహత్యలకు కారణమైందని.. కానీ తాము మాత్రం మిగతా 2లో..



## ముగ్గురు ఐపిఎస్‌లపై సస్పెన్షన్ కొనసాగింపు
**మరో ఆరు నెలలు పొడగించిన ప్రభుత్వం**

అమరావతి,మార్చి12(ప్రజాజ్యోతి): ఏపీలో ముగ్గురు సీనియర్ ఐపీఎస్ అధికారులపై సస్పెన్షన్‌ను ప్రభుత్వం మరో ఆరు నెలలు పొడిగించింది. ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ పీఎస్ఆర్ ఆంజనేయులు, విజయవాడ మాజీ సీపీ కాంతిరాణా , ఐపీఎస్ అధికారి విశాల్ గున్నిని గతంలో సస్పెండ్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆ గడువు ముగియడంతో సస్పెన్షన్‌ను సెప్టెంబరు 25 వరకు పొడిగిస్తున్నట్టు ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. తప్పుడు కేసులో ముంబయి సినీ నటి కాదంబరీ జత్వానీని అరెస్టు మిగతా 2లో..

## ఆయిల్ ఫీల్డ్స్ రెగ్యులేషన్ బిల్లుకు ఆమోదం

న్యూఢిల్లీ,మార్చి12(ప్రజాజ్యోతి): లోక్‌సభలో ప్రవేశపెట్టిన ఆయిల్ ఫీల్డ్స్ (రెగ్యులేషన్ అండ్ డెవలప్‌మెంట్) సవరణ బిల్లు 2024 ఆమోదం పొందింది. ఈ బిల్లును పెట్రోలియం, సహజవాయువు శాఖా మంత్రి హర్‌దీప్ సింగ్ పూరి ప్రవేశపెట్టారు. ఈ బిల్లు మూజువాణి ఓటింగ్ ద్వారా ఆమోదం లభించింది. ఇదిలా ఉండగా రైల్వేశాఖ పనితీరుపై బుధవారం రాజ్యసభలో చర్చ జరిగింది. హోలీ కారణంగా రాజ్యసభ సోమవారానికి వాయిదా పడింది. చర్చల్లో వచ్చిన ప్రశ్నలపై రైల్వేశాఖా మంత్రి సోమవారం బదులివ్వనున్నారు.



# రాష్ట్రవ్యాప్తంగా వైకాపా యువతపోరు
## ర్యాలీలు, ధర్నాలతో రాష్ట్రంలో ఆందోళన
## విజయవాడలో ఉద్రిక్తంగా మారిన పోరుబాట

విజయవాడ,మార్చి12(ప్రజాజ్యోతి): ఫీజుల చెల్లింపుపై వైకాపా పిలుపుతో రాష్ట్రవ్యాప్తంగా వైసిపి పోరుబాట పట్టింది. యువత పోరు పేరుతో అన్ని జిల్లాల్లో ధర్నలు, ర్యాలీలు నిర్వహించి వినతిపత్రాలు సమర్పించారు. ఈ క్రమంలో యువత పోరు పేరుతో కలెక్టరేట్‌ను ముట్టడించేందుకు వైసీపీ నేతలు ప్రయత్నించడం తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. వైసీపీ నేతలు జోగి రమేష్, వెల్లంపల్లి శ్రీనివాస్, మల్లాది విష్ణు, దేవినేని అవినాష్, మేయర్ భాగ్యలక్ష్మి, పోతున మహేష్, గౌతమ్ రెడ్డి వైసీపీ నేతలు కలెక్టరేట్ ముట్టడికి వచ్చారు. దీంతో వారిని పోలీసులు అడ్డుకున్నారు. అయితే బారికేడ్స్ తోసుకుని మరీ వైసీపీ నేతలు కలెక్టరేట్‌లోకి వచ్చారు. డౌన్ డౌన్ చంద్రబాబు అంటూ నినాదాలు చేశారు. ఈ క్రమంలో పోలీసులకు వైసీపీ నేతలకు మధ్య తోపులాట చోటు చేసుకుంది. కలెక్టరేట్ మూడు గేట్లను కూడా ఫ్యాన్ పార్టీ నేతలు ముట్టడించారు. చివరకు పోలీసులను తోసుకొని కలెక్టరేట్లోకి ప్రవేశించిన నేతలు.. కలెక్టర్ లేకపోవడంతో డీఆర్‌ఓకు వినతి పత్రం మిగతా 2లో..

# సంపాదకీయం

## మోడీకి ప్రత్యామ్నాయం ఏదీ!!

దేశ రాజకీయాల్లో ఇప్పుడు నిస్తేజం ఆవరించింది. బిజెపిని ఢీకొనేందుకు ఏర్పడ్డ ఇండియా కూటమి షెడ్డుకు చేరింది. కూటమిగా పనిచేసేందుకు అందులోని పార్టీలు ముందుకు రావడం లేదు. ఎవరికి వారే యమునాతీరే అన్నచందంగా పార్టీల వ్యవహారం సాగుతోంది. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో కాంగ్రెస్ నిర్మానాత్మక ప్రతిపక్షంగా వ్యవహరిస్తుందన్న నమ్మకం కుదరడం లేదు. టిఎంసి,డిఎంకె పార్టీలు పార్లమెంటులో సొంత ఎజెండాతో పోతున్నాయి. వాటికి అవసరమైన మేరకు ఆందోళన చేస్తున్నాయి. డిఎంకె జాతీయ విద్యావిధానం, హిందీ వ్యతిరేకతపైనే రాజకీయాలు చేస్తోంది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల అవతకవలు, ఓటరల జాబితాపై పోరాడుతోంది. మొత్తంగా అన్ని పార్టీల్లోనూ సొంత ఎజెండాలే తప్ప ప్రజల ఎజెండా కానరావడం లేదు. పార్లమెంటులో ప్రజల పక్షాన నిలిచామని చెప్పుకోవడానికి ఈ పార్టీలు పనిచేయలేక పోతున్నాయి. రెండోదఫా పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం అయ్యాయి. బడ్జెట్‌లో ప్రతిపాదించిన అంశాలపై నిలదీసే కార్యక్రమంకానరావడం లేదు. నాయకుడిగా రాహుల్ ఇంకా పరిణతి చెందలేదు. పార్టీ పెత్తనాన్ని అట్టిపెట్టుకోవడం మినహా దేశాన్ని నడిపించే సత్తా ఉ ందని నిరూపించుకోలేక పోతున్నారు. రాహుల్‌తో పోలిస్తే ప్రియాంక కొంత చురుకుగా ఉంటున్నారు. ఇకపోతే ఢిల్లీ ఎన్నికల ఫలితాల తరవాత ఆప్ ఓటమితో..ప్రత్యామ్నాయ రాజకీయాలకు గండిపడింది. ఆప్ అవినీతి కారణంగా ప్రజలు ఇతర పార్టీలను నమ్మే విధంగా లేరు. దీంతో బిజెపికి తీరుగులదేన్న విధంగా పరిస్థితి మారుతోంది. డబుల్ ఇంజన్ అంటూ మోడీ చేసిన ప్రచారం బాగా పనిచేసిందనే చెప్పాలి. అలాగే మోడీ కాంగ్రెస్ ముక్త భారత్ నినాదానికి మరింత బలం చేకూరింది. మోడీ నాయకత్వానికి తిరుగులేదని నిరూపితం అయ్యింది. బిజెపియే దేశానికి రక్ష అన్న వాదనకు కూడా బలం చేకూరింది. ఇదే సందర్భంలో ప్రత్యామ్నాయ రాజకీయాలు అంటూ బయలుదేరిన పార్టీలకు ఈ ఫలితాలు ఎదురుదెబ్బగానే భావించాలి. ప్రత్యామ్నాయ రాజకీయాలకు పెద్దగా అనుకూలం కాదని తేలింది. కాంగ్రెస్ కుటుంబ రాజకీయాలను ప్రజలు ఆమోదించడం లేదని వరుస పరిణామాలు రుజువు చేశాయి. అలాగే కాంగ్రెస్ నాయకత్వం మారాల్సిన అవసరాన్ని గుర్తించాలి. రాహుల్, ప్రియాంకలు కాంగ్రెస్ నావను గట్టెక్కించలేరని కూడా తేలిపోయింది. మోడీ ఛరిష్మా తగ్గలేదని కూడా ఢిల్లీ ఫలితాలు మరోమారు రుజువు చేస్తున్నాయి. డబుల్ ఇంజిన్ ప్రభుత్వం అంటూ మోడీ చేసిన ప్రచారం ప్రజలను ఆలోచింపచేసిందనే చెప్పాలి. ఇకపోతే సంప్రదాయ ఓటు అన్నదానికి అర్థం లేకుండా పోతోంది. ఓటర్లు కూడా ఎప్పటికప్పుడు మారుతున్నారు. ఓ రకంగా చెప్పాలంటే ఫలానా పార్టీకే అంటిపెట్టుకుని ఓటర్లు ఉండడం లేదు. మోడీకి ప్రత్యామ్నాయ నేతగా ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ఆవిర్భవించినట్లు ప్రచారం జరిగినా..అవినీతి మరకలు అతడిని అథఃపాతాళానికి తొక్కేశాయి. ఢిల్లీలో రెండుసార్లు అధికారం నిలుపుకోవడంతో పాటు పంజాబ్‌లో అధికారం చేపట్టడంతో తనకు తిరులేదని భావించారు. ప్రధాని పదవిపై కన్నేసి అడ్డమైన గడ్డి తిన్నారు. మోడీకి తానే ప్రత్యామ్నాయం అనుకుని కేజ్రీవాల్ విర్రవీగారు. ఈ క్రమంలో నీచరాజకీయాలకు లోనయ్యారు. ఇక యూపిని తీసుకుంటే యోగి పాలనా దక్షతకు తోడు మోడీ డబుల్ ఇంజిన్ ప్రచారం బాగా పనిచేసింది. యూపిలో వరుసగా రెండోసారి అధికారం నిలుపుకోవడం కూడా బిజెపికి ఓ చరిత్రగా చూడాలి. యూపి ఫలితాలను విశ్లేషించుకుంటే ఎస్పీ బలం పుంజుకుంది. తొలిసారి వంద సీట్లను దాటింది. ప్రధాన ప్రతిపక్షంగా నిలిచింది. బిఎస్పీతో పాటు కాంగ్రెస్ కూడా యూపిలో పూర్తిగా తుడిచిపెట్టుకుని పోయే పరిస్థితి ఏర్పడింది. అక్కడ రాహుల్,ప్రియాంకల ప్రచారం ప్రభావం ఏ మాత్రం కనిపించలేదు. ఇందిరతో ప్రియాంకను పోలుస్తూ ఇటీవల దేశంలో పెద్ద ఎత్తున ప్రచారం సాగినా పెద్దగా ప్రయోజనం లేకుండా పోయింది. బిజెపి పట్ల ప్రజలు ఇంకా విశ్వాసంతోనే ఉన్నారు. దీనికి ప్రధాన కారణం అవినీతి రహిత పాలన కూడా బాగా పనిచేసిందనే చెప్పాలి. దేశ ప్రయోజనాలను కూడా ప్రజలు ఆశిస్తున్నారు. ఆలాగే ప్రత్యామ్నాయ రాజకీయాలకు అడుగు పడుతుందా అన్నది కూడా ఇప్పుడు అనుమానంగా మారింది. కాంగ్రెస్ తాను గిరిగీసుకున్న చట్రం నుంచి బయటపడాలి. తనను తాను సంస్కరించుకోవాలి. ప్రజాపోరాటాలతో రాటుదేలాలి. కేవలం ఒక్కటంటే ఒక్క పాదయాత్ర చేసి ఇక అంతా అయ్యిందన్న ధీమాలో రాహుల్ ఉన్నారు. అలా అనుకుంటే పొరపాటు. ప్రజలు కాంగ్రెస్‌కే ఎందుకు ఓటేయాలన్న ఆలోచన కలిగించగలగాలి. గతంలో తెలంగాణ సిఎంగా ఉన్న సమయంలో కెసిఆర్ కూడా గుణాత్మక రాజకీయాలు అంటూ బయలు దేరారు. ఆయనకు మమతా బెనర్జీ, ఉద్దవ్ థాక్రే, స్టాలిన్ లాంటి నేతలు మద్దతు పలికారు. పికె లాంటి వారు వ్యూహాలు పన్నారు. ఫలితాలు బిజెపికి వ్యతిరేకంగా వస్తాయిన అంతా ఆశించారు. కానీ ఇప్పుడు కెసిఆర్ ఫామ్ హౌజ్‌కే పరిమితం అయ్యారు. తెలంగాణలో అధికారం కోల్పోవడంతో ఆయన చురుకైన పాత్ర పోషించడం లేదు. మోడీని నిలువరించేందుకు ప్రతిపక్షాలను ఐక్యం చేయాలన్న సంకల్పంలో ఇప్పుడు రాజకీయంగా శూన్యం ఏర్పడిందనే చెప్పాలి. ఎందుకంటే మోడీ వ్యూహాల ముందు అంతా దిగదుడుపే అని తేలిపోయింది. కాంగ్రెస్ పార్టీ అధికార పగ్గాలను కుటుంబం నుంచి తప్పిస్తే తప్ప దానిని ముందుకు తీసుకుని వెళ్లడం సాధ్యం కాదు. ఆయా రాష్ట్రాల్లో బిజెపి అధికారం నిలబెట్టు కోవడమన్నది బిజెపికి కలసివచ్చే అంశగా చూడాలి. అలాగే మోడీ, అమిత్ షాల ఉమ్మడి నాయకత్వం పట్ల ప్రజల విశ్వాసం చెదరలేదని, వారికి తిరుగులేదని కూడా చెప్పుకో వచ్చు. ఇదే సందర్బంలో ప్రాంతీయ పార్టీలకు ప్రత్యామ్నాయం కూడా అంత సులభం కాదని కూడా గుర్తించాలి.

# ఉమెన్ ఎంపవర్‌మెంట్

మొదటిపేజీ తరువాయి..

ఆస్తిలో హక్కును తొలిసారి ఎన్టీఆర్ కల్పించారని గుర్తుచేశారు. 'తల్లి, చెల్లికి ఆస్తిలో వాటా ఇవ్వని వ్యక్తి గతంలో సీఎంగా ఉన్నారు. ఇచ్చిన ఆస్తిని కూడా వెనక్కి తీసుకునేందుకు కోర్టుకు వెళ్లారు. ప్రజలకు ఆదర్శంగా ఉండాల్సిన వ్యక్తే.. తల్లి, చెల్లికి ఆస్తిలో వాటా ఇవ్వలేదు. మా ప్రభుత్వ హయాంలో తొలిసారి విద్యా, ఉద్యోగాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాం అని చంద్రబాబు అన్నారు.. దీంతో వారు బాగా చదువుకున్నారు. ప్రస్తుతం మహిళలకే ఎదురుకట్నం ఇచ్చే పరిస్థితి వచ్చింది. ఆడబిడ్డ పుడితే రూ.5 వేలు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశాం. స్థానిక సంస్థల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాం.

డీలిమిటేషన్ పూర్తయితే సుమారు 75 మంది మహిళలు అసెంబ్లీకి వస్తారని అన్నారు. పసుపు, కుంకుమ కింద రూ.10 వేల చొప్పున రూ.9,689 కోట్లు ఇచ్చాం. మహిళలకు భద్రత, నమ్మకాన్ని కలిగించాం. తెలుదేశం పార్టీ.. తెలుగింటి ఆడపడుచుల పార్టీ. దీపం-2 కింద 3 సిలిండర్లు ఉచితంగా ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. డ్వాక్రాలో మహిళలు రూపాయి పొదుపు చేస్తే నేనూ రూపాయి ఇచ్చాను. డ్వాక్రా సంఘాల మద్దతుతో 50 లక్షల ఎకరాల్లో ప్రకృతి సేద్యం చేస్తాం. రాజధాని కోసం 29 వేల మంది రైతులు 34 వేల ఎకరాలు ఇచ్చారు. భూమి అంటే సెంటిమెంట్.. ఎవరూ ఇవ్వడానికి ఇష్టపడరు. ప్రపంచంలో ఎక్కడా జరగని విధంగా 34 వేల ఎకరాలు స్వచ్ఛందంగా ఇచ్చారు. అమరావతి బతికి ఉందంటే కారణం మహిళలు చూపించిన చొరవ, తెగువేనని అన్నారు. మహిళా సాధికారిత ప్రారంభం అయ్యింది టీడీపీతోనే అని చెప్పుకొచ్చారు. 1986లో మహిళలకు ఆస్తిలో సమాన హక్కులు ఇచ్చారన్నారు. మహిళా విద్యకు ఎంతో ప్రాధాన్యం ఇచ్చామన్నారు. 1995లో మహిళా ఎంపవర్‌మెంట్ కోసం ఆలోచిస్తూ డ్వాక్రా ఉమెన్ ద్వారా ఎంపవర్ చేయాలని నిర్ణయించామన్నారు. విద్యా, ఉద్యోగాలు, రాజకీయాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఇచ్చామని తెలిపారు. దీని వల్ల ఆడబిడ్డలు చదువుకున్నారని... వారు కూడా పనిచేయడం ప్రారంభించారన్నారు. సూర్యకుమారి ఐఏఎస్... ఆమె 1996లో గ్రూప్ వన్ ఆఫీసర్‌గా సెలెక్ట్ అయ్యి ఈరోజు మహిళా శిశు సంక్షేమ శాఖా సెక్రెటరీగా పనిచేస్తున్నారన్నారు. ఆరోజు బెనిఫిషరీ ఈరోజు వారి కోసం పాలసీలు రూపొందిస్తు న్నారని.. ఇది సజీవ సాక్ష్యమని చెప్పుకొచ్చారు. పుట్టిన అమ్మాయి భారం కాదు ఇంటికి మహలక్ష్మి అన్నామని... వారి పేరుతో ఓ 5వేలు డిపాజిట్ చేయించామని తెలిపారు. మగపిల్లలు, ఆడపిల్లలకు తేడాలేదని ఆడపిల్లలకు సైకిళ్లు కొనిచ్చినట్లు చెప్పారు.స్పీకర్‌గా ప్రతిభా భారతికి అవకాశం ఇచ్చామన్నారు. 8 శాతంతో ప్రారంభమైన రాజకీయ రిజర్వేషన్లు స్థానిక సంస్థలలో 33 శాతం అయ్యిందన్నారు. ఆడవాళ్లు మగవాళ్ళకంటే తెలివైన వారని.. ఈ విషయం చాట్ జీపీటీని అడిగినా చెపుతుందన్నారు. అమెరికా లాంటి దేశంలో కూడా మహిళల్లో సమానత్వం లేదన్నారు. ఆర్టీసీలో ఆడ కండెక్టర్‌లు చాలా బాగా పనిచేస్తున్నారని కొనియాడారు. 65 లక్షల గ్యాస్ కనెక్షన్‌లు ఆడబిడ్డలకు ఇప్పించామన్నారు. దీపం 2 కింద మూడు సిలెండర్‌లు ఇస్తున్నామని.. డ్వాక్రా సంఘాలు లేని ఊరూ లేదు, ఇల్లు లేదన్నారు. 50 లక్షల ఎకరాల్లో ప్రకృతి సేద్యం చేస్తామని మహిళల అండ ఉందనే ప్రకటించినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. అయిదు సంవత్సరాలు అమరావతి మహిళలు ఎంత విరోచితంగా పోరాడారని... వారు చేసిన తప్పేంటి అని అన్నారు. అమరావతి రాజధాని కోసం 29 వేల మంది రైతులు 30 వేల ఎకరాల భూమి రాజధాని కట్టుకోవడానికి ల్యాండ్ పూలింగ్ కింద ఇచ్చారన్నారు. వాలంట్రీగా వచ్చి భూములు ఇచ్చారని.. డెవలెప్మెంట్ చేశాక తిరిగి ప్లాట్‌లు ఇస్తామన్నామని తెలిపారు. ఎక్కడా జరగని ఇలాంటి గొప్ప ప్రయోగం చేస్తే మూడు రాజధానులు అని మూడు ముక్కలు ఆట ఆడారని మండిపడ్డారు. ఇదే అసెంబ్లీలో సమావేశాలు పెట్టి ఈ అసెంబ్లీకి భూమి ఇచ్చిన వ్యక్తులను హింసించారన్నారు. ఇదెక్కడి న్యాయం వాళ్ల భూమి మీద మనం కుర్చున్నామని.. వాళ్ల భూమి మీద మనం పరిపాలిస్తున్నామన్నారు. అయిదే సంవత్సరాలు వారు వీర వనితల్లా పోరాడారని కొనియాడారు. వారి ఇళ్లపై, బాత్ రూంలపై డ్రోన్‌లు ఎగరేస్తే అప్పటి పాలకులను ఏమనాలంటూ ÷ర్ అయ్యారు. న్యాయస్థానం టూ దేవస్థానం పాదయాత్ర చేస్తే వారికి భోజనం చేయడానికి హాలు ఇవ్వకుండా చేస్తే రోడ్డుపై భోజనాలు చేశారన్నారు. మహిళలు చూపిన చొరవవల్లే అమారావతి బ్రతికిందన్నారు. నేడు మరలా ఇక్కడ వారి త్యాగం మూలంగానే సమావేశాలు పెట్టుకోగలుగుతున్నామని.. అమరావతి చరిత్రలో వారి త్యాగం నిలిచిపోతుందని సీఎం చంద్రబాబు వెల్లడించారు.



## రాష్ట్రాన్ని అప్పల ఊబిలోకి నెట్టిన జగన్

మొదటిపేజీ తరువాయి..

విద్యను దూరం చేయాలనే జగన్ కుట్ర అర్థమవుతోందన్నారు. 5 మెడికల్ కాలేజీలలో అరకొర మౌలిక వసతులతో, కేవలం పేరు కోసం ఆర్భాటంగా తరగతులు ప్రారంభించారని విమర్శించారు. చదువు చెప్పడానికి అధ్యాపకులు లేరు.. సేవలందించడానికి నర్సింగ్, పారామెడికల్ సిబ్బంది లేరన్నారు. బాలికలు ఉండడానికి వసతి భవనాల్లేవన్నారు. పులివెందుల కళాశాలకు ప్రజాధనం రూ.300 కోట్లు ఖర్చు పెట్టిన జగన్, మదనపల్లిలో రూ.500 కోట్లకు గాను రూ.30 కోట్లు కుడా ఖర్చు పెట్టలేదన్నారు. నర్సీపట్నంకు కేవలం 2 శాతం నిధులు, పాలకొల్లు కాలేజీకి సున్నా నిధులు ఖర్చు పెట్టారని మండిపడ్డారు. అన్ని మెడికల్ కాలేజీల పరిస్థితి ఇదే అని తెలిపారు. గిరిజన ప్రాంతంలో పార్వతీపురం కాలేజీ పట్ల చిత్తశుద్ధి లేని గత ప్రభుత్వం టెండర్లు కూడా పిలువలేదన్నారు. నిధులు ఖర్చు పెట్టకుండా, భవనాలు నిర్మించకుండా, బోధనా సిబ్బందికి నోటిఫికేషన్ ఇవ్వకుండా మెడికల్ కాలేజీలెలా ప్రారంభించాలని ప్రశ్నించారు. ఎలా నాణ్యమైన వైద్యవిద్యను బోధించాలని నిలదీశారు. నాలుగేళ్లలో గుర్రం నాడా మాత్రం తెచ్చి, ఏడాదిలో గుర్రం ఎందుకు తేలేదని మమ్మల్ని ప్రశ్నిస్తున్నారంటూ ఎద్దేవా చేశారు. మాజీ సీఎం చేతకానితనం ఇవాళ వైద్యవిద్యను అభ్యసించాలనుకునే విద్యార్థులకు శాపంలా మారిందన్నారు. మరీ ముఖ్యంగా జీవో 108 తెచ్చి పేదలకు ప్రభుత్వ కళాశాలల్లో రూ.15,000 లకు అందాల్సిన వైద్యవిద్యను రూ. 25 లక్షల దాకా పెంచిన పేదల వ్యతిరేకి పెత్తందారు జగన్ అని దుయ్యబట్టారు. మెడికల్ కాలేజీ పురోగతి చూసినా ఏమున్నది గర్వకారణం, సమస్త కాలేజీలు పునాదులకే పరిమితమని.. ఇదీ నాలుగేళ్ల వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ నిర్వాకమంటూ విరుచుకుపడ్డారు. మదనపల్లి, ఆదోని, అమలాపురం, బాపట్ల, పెనుకొండ, పాలకొల్లు వైద్య కళాశాలల పురోగతి చూస్తే వాస్తవాలు ప్రజలకు తెలుస్తాయన్నారు. వీటిలో వైద్యవిద్యను ఎలా చెప్పాలో జగన్‌మోహన్ రెడ్డే చెప్పాలని మంత్రి సత్యకుమార్ వ్యాఖ్యలు చేశారు.

## ముగ్గురు ఐపిఎస్‌లపై సస్పెన్షన్ కొనసాగింపు

మొదటిపేజీ తరువాయి..

చేసి, ఇబ్బందులకు గురిచేసిన వ్యవహారంలో ఈ ముగ్గురిపై పలు అభియోగాలున్నాయి. ముగ్గురూ అఖిలభారత సర్వీసు నిబంధనలు ఉల్లంఘించారన్న అభియోగాలపై రివ్యూ కమిటీ సిఫారసు తర్వాత ఐపీఎస్‌ల సస్పెన్షన్ పొడిగిస్తున్నట్లు ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు.

# రాష్ట్రవ్యాప్తంగా వైకాపా యువతపోరు



మొదటిపేజీ తరువాయి..

అందజేశారు. అనంతరం వైసీపీ నేతలు వెల్లంపల్లి శ్రీనివాస్, జోగి రమేష్ మీడియాతో మాట్లాడుతూ.. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పేద విద్యార్థుల ఆవేదనను కూటమి నాయకుల దృష్టికి తీసుకువచ్చే విధంగా చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఒక ఉద్యమం లాగా విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు జిల్లా కలెక్టరేట్ కార్యాలయాలకు ముట్టడిస్తున్నామన్నారు. ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వాలని.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి విద్యార్థులకు అన్యాయం చేస్తోందని విమర్శించారు. ఉచిత ఫ్రీ మెడికల్ కాలేజీలను జగన్ మోహన్ రెడ్డి అందించడానికి శ్రీకారం చుడితే, మెడికల్ సీట్లను అమ్ముకునే కూటమి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. తమ పిల్లలకు ఫీజులు కట్టడం లేదని, హాల్ టికెట్స్ ఇవ్వటం లేదని, ఎగ్జామ్స్ రాయనివ్వడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారని అన్నారు. జగన్ ముఖ్యమంత్రిగా ఉంటే బాగుండు అని తమ బాధలు తీరేవని విద్యార్థులు బాధపడుతున్నారన్నారు. వైసీపీ నేతలు అందరం కలిపి ప్రతి జిల్లాలో కలెక్టర్ కార్యాలయాలకు వెళ్లి వినతి పత్రాలు అందిస్తున్నామని వైసీపీ నేతలు పేర్కొన్నారు.



# నిరుద్యోగ భృతికి గుండుసున్నా

**ఫిజు రియంబర్స్‌మెంట్ నీరుగార్చే యత్నం**

**నెల్లూరు యువతపోరులో మాజీమంత్రి కాకాణి**

నెల్లూరు,మార్చి12(ప్రజాజ్యోతి): కూటమి ఎన్నికల సమయంలో నిరుద్యోగులకు భృతి చెల్లిస్తామని హామీ ఇచ్చిందని, ఇంతవరకూ ఆ ఊసే లేదని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి విమర్శించారు. సమున్నత ఉద్దేశంతో ప్రవేశపెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ప్రభుత్వం నీరుగారుస్తోందని, బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ ఏడాది తల్లికి వందనంను ఎగ్గొట్టారని, వచ్చే ఏడాది నుంచి ఇస్తామని చెబుతున్నారని మండిపడ్డారు. వైసీపీ హయాంలో విద్యారంగం ఎంతో



పటిష్టంగా తయారైందని మాజీ మంత్రి కాకాణి చెప్పుకొచ్చారు. నెల్లూరులో వైసీపీ ఆధ్వర్యంలో 'యువత పోరు' కార్యక్రమం జరిగింది. వీఆర్ కళాశాల సెంటర్ నుంచి కలెక్టరేట్ వరకూ ర్యాలీ కొనసాగింది.

'యువత పోరు' కార్యక్రమంలో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ? 'సమున్నత ఉద్దేశంతో ప్రవేశపెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ప్రభుత్వం నీరుగారుస్తోంది. బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలను కూడా ప్రభుత్వం ప్రైవేటీకరిస్తోంది. నిరుద్యోగులకు భృతి చెల్లిస్తామని హామీ ఇచ్చారు, ఇంతవరకూ ఆ ఊసే లేదు. ఈ ఏడాది తల్లికి వందనాన్ని ఎగ్గొట్టారు, వచ్చే ఏడాది నుంచి ఇస్తామని చెబుతున్నారు. బ్జడెట్లో రూ.8 వేల కోట్లను మాత్రమే కేటాయించారు. ఈ పథకానికి రూ.16వేల కోట్ల నిధులు అవసరమవుతాయి. విద్యా రంగాన్ని సీఎం చంద్రబాబు దెబ్బ తీస్తున్నారు. వైసీపీ హయాంలో విద్యారంగం ఎంతో పటిష్టంగా తయారైంది. నాడు-నేడుతో పాఠశాలలకు కొత్త రూపును మాజీ సీఎం వైఎస్ జగన్ తీసుకువచ్చారు' అని అన్నారు.

మరోవైపు కర్నూలు కలెక్టరేట్ ముందు వైసీపీ ఆధ్వర్యంలో ఫీజు పోరు ఆందోళన చేపట్టారు. గౌరీ గోపాల్ సర్కిల్ నుంచి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన బకాయిలు చెల్లించాలని.. నిరుద్యోగ భృతి హామీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఫీజు పోరు కార్యక్రమంలో వైసీపీ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి, ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి, మంత్రాలయం ఎమ్మెల్యే బాల నాగిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు శ్రీదేవి, సాయి ప్రసాద్ రెడ్డి, కోడుమూరు సమన్వయకర్త ఆదిమూలపు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యారంగం తీరు అధ్వాన్నం

మొదటిపేజీ తరువాయి..

55 రోజుల్లోనే నియామకాలు పూర్తి చేశామని రేవంత్ చెప్పుకొచ్చారు. కొత్తగా ఉద్యోగాలు పొందిన 1292 మంది జూనియర్ లెక్చరర్లకు, 240 మంది పాలిటెక్నికల్ లెక్చరర్లకు రవీంద్ర భారతిలో సీఎం రేవంత్ రెడ్డి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. తెలంగాణలో విద్యా ప్రమాణాలు పడిపోవడం ఆందోళనకరమన్నారు. కొత్తగా నియామకమైనవారు తెలంగాణ భవిష్యత్‌ను తీర్చిదిద్దాలని సూచించారు. ఉద్యోగాలపై కోర్టుల్లో చిక్కుముడులు విప్పుతూ సమస్యలు పరిష్కరిస్తున్నామన్నారు. తెలంగాణలో ప్రైవేట్ స్కూళ్లు, కాలేజీలతో గవర్నమెంట్ విద్యాలయాలు పోటీ పడలేకపోవడం బాధాకరం అన్నారు. ప్రైవేట్ స్కూళ్లలో చదువు చెప్పే వారికన్నా గవర్నమెంట్ లెక్చరర్లకే ఎక్కువ నాలెడ్జ్ ఉందని.. అయినా రిజల్ట్ వారికంటే తక్కువ రావడంపై శ్రద్ధ పెట్టాలన్నారు. ప్రైవేట్ సంస్థలకు ధీటుగా ప్రభుత్వ స్కూళ్లు, కాలేజీలను తీర్చి దిద్దాలని చెప్పుకొచ్చారు. ఒక ఇంట్లో ప్రభుత్వ ఉద్యోగం వస్తే..ఆ కుటుంబ భవిష్యత్ మారిపోతుందని.. వారి కష్టాలన్నీ తొలగిపోతాయని వివరించారు. భవిష్యత్ లో మరిన్ని

నోటిఫికేషన్లు ఇచ్చి తాము ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటామన్నారు. తమ ప్రభుత్వం ఏర్పడటంలో నిరుద్యోగుల పాత్ర కీలకం అని గుర్తు చేశారు.ఉద్యోగ బాధ్యతలు చేపడుతున్న వారికి సీఎం అభినందలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇచ్చిన మాటల ప్రకారం 57,946 ఉద్యోగ నియామకాలు చేపట్టామని గర్వంగా చెబుతున్నామన్నారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో అయినా మొదటి సంవత్సరంలోనే 50 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలు చేపట్టిన రాష్ట్రం తెలంగాణ మాత్రమే అని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో అభివృద్ధి పథంలో నడిస్తే భవిష్యత్‌తరాల అభివృద్ధికి ఉపయోగపడుతుందన్నారు. తెలంగాణ ఉద్యమానికి నిరుద్యోగం కూడా ఒక కారణమన్నారు. తెలంగాణ సాధనలో నిరుద్యోగులది కీలకపాత్ర అని చెప్పుకొచ్చారు. కేసీఆర్ కుటుంబంలో ఉద్యోగాలు పోవడం వల్లే ఇప్పుడు నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తున్నాయన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఉద్యోగ నియామకాలు చేపట్టలేదని.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 50 వేల ఉద్యోగ నియామకాలు చేపట్టామని తెలిపారు. దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉందని గ్రహించాలన్నారు. 55 రోజుల్లోనే 11 వేల టీచర్ పోస్టులు భర్తీ చేశామన్నారు. విద్యార్థులపై ప్రభుత్వం పెట్టేది ఖర్చు కాదని.. అది వారి భవిష్యత్‌కు పెట్టుబడి అని చెప్పుకొచ్చారు. తెలంగాణలో విద్యా ప్రమాణాలు పెంచాలని తెలిపారు. ప్రభుత్వ స్కూళ్లలో విద్యాప్రమాణాలు పెంచేందుకే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌ను నిర్మించబోతున్నామన్నారు. ఇటీవలే 55 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ కోసం రూ.11000 కోట్లు కేటాయించామని తెలిపారు. విద్యార్థి, నిరుద్యోగుల్లో నైపుణ్యాన్ని పెంచేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని సీఎం చెప్పారు. చదువుతో పాటు సాంకేతిక నైపుణ్యం ఉండాలన్నారు. ప్రపంచమంతా తెలంగాణ వైపు చూస్తోందన్నారు. ఐటీ, ఫార్మా రంగాల్లో ప్రపంచానికే తెలంగాణ నుంచి ఎగుమతులు జరుగుతున్నాయన్నారు. చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. క్రీడలు మన దేశ ప్రతిష్టను పెంపొందిస్తాయని చెప్పుకొచ్చారు.

# కోటరీ గుప్పటిట్లో జగన్



మొదటిపేజీ తరువాయి..

కంపెనీ విషయంలో నేను జోక్యం చేసుకోను. ఎవరికీ ఉద్యోగం కూడా ఇవ్వమని అడగను. నాకు కుటుంబ బంధాలే ముఖ్యం. జగన్ మోహన్‌రెడ్డి ప్రమేయ ఉందా? అని అడిగారు. నాకు తెలిసినంత వరకూ కేవీరావు, శరత్ చంద్రారెడ్డికి డీల్ చేసింది.. కర్త కర్మ క్రియ విక్రాంత్‌రెడ్డేనని చెప్పాను. అవసరమైతే పిలుస్తామని అన్నారు. ఈ కేసు ఇక్కడితో ఆగినా, ఆగకపోయినా నాకు వచ్చే నష్టం లేదు. నేను కేవీరావుతో మాట్లాడినట్లు నిరూపించండి.

నేను ఎవరి దగ్గరా ప్రతిఫలం ఆశించలేదని అన్నారు. వైసీపీలో ఉన్న ద్వితీయ శ్రేణి నాయకులు నాకూ మా నాయకుడికి మధ్య అభిప్రాయ భేదాలు సృష్టించి, జగన్‌మోహన్‌రెడ్డి మనసు విరిచే ప్రయత్నం చేసి, విజయం సాధించారు. మూడున్నర సంవత్సరాల పాటు అవమానాలు పాలయ్యా. నేను దిగిన ప్రతి మెట్టు ఇంకొకరు పైకి ఎక్కడానికి ఉపయోగపడింది. దీంట్లో చాలా మంది పాత్రధారులు, సూత్రధారులు ఉన్నారు. ఈ పార్టీ నుంచి వెళ్లిపోయినందుకు నేను ఏవిధంగానూ నష్టపోవడం లేదు. చిత్తశుద్ధితో పనిచేశా. ఇప్పుడు కూడా జగన్‌మోహన్‌రెడ్డి బాగుండాలని కోరుకుంటున్నా. జగన్ చుట్టూ ఉన్న కోటరీ నుంచి ఎప్పుడు బయటపడతారో ఆ రోజు ఆయనకు భవిష్యత్ ఉంటుంది. ఇంతకన్నా ఏమీ చెప్పలేనని అన్నారు.

## కేంద్రమంత్రి శ్రీనివాసవర్మ కారుకు ప్రమాదం

**ప్రమాదంలో మంత్రికి స్వల్ప గాయాలు**

**అలాగే విజయవాడ బయలుదేరిన మంత్రి**

న్యూఢిల్లీ,మార్చి12(ప్రజాజ్యోతి): దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన కారు ప్రమాదంలో కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ గాయపడ్డారు. రెండు కార్లు ఢీకొని తృటిలో ప్రాణాపాయం తప్పడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

షెడ్యూల్ ప్రకారం కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ బుధవారం సాయంత్రం విజయవాడ రావాల్సి ఉంది. ఈ మేరకు పార్లమెంట్ భవనం దగ్గరలోని విజయ్ చౌక్ నుంచి ఎయిర్‌పోర్టుకు ఆయన కారులో బయలుదేరారు. అయితే మార్గమధ్యంలో ఓ వాహనాన్ని తప్పించబోయిన కేంద్రమంత్రి డ్రైవర్.. సడెన్ బ్రేక్ వేశాడు. దీంతో ఎదురుగా వస్తున్న మరో కారును శ్రీనివాసవర్మ వాహనం ఢీకొట్టింది. సడెన్ బ్రేక్ వేయడంతో కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ తల, కాలుకు స్వల్పగాయాలు అయ్యాయి. డ్రైవర్‌కు మాత్రం ఎలాంటి గాయాలూ కాలేదు. ఈ ప్రమాదంతో కాసేపు ఆందోళనకు గురైన కేంద్రమంత్రి అనంతరం తేరుకుని అదే కారులో విమానాశ్రయానికి చేరుకున్నారు. సాయంత్రం 05:30 గంటల సమయానికి విమానం ఎక్కి విజయవాడ బయలుదేరారు. విజయవాడలో గురువారం జరిగే ఓ కార్యక్రమంలో కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ పాల్గొననున్నారు. మరోవైపు శ్రీనివాసవర్మకు ప్రమాదం జరిగిందని తెలుసుకున్న బీజేపీ శ్రేణులు ఆందోళనకు గురయ్యారు.

## మండలిలో వాయిదా తీర్మానాల గొడవ

### చర్చలకు వైకాపా పట్టు..సభ కాసేపు వాయిదా

అమరావతి,మార్చి12(ప్రజాజ్యోతి): ఏపీ శాసనమండలి సమావేశాలు బుధవారం ఉదయం ప్రారంభం కాగానే వాయిదా తీర్మానలపై చర్చకు వైకాపా పట్టుబట్టింది. దీంతో సభలో గందరగోళం నెలకొనడంతో ఛైర్మన్ పదినిముషాలు సభను వాయిదా వేశారు. సభ మొదలైన వెంటనే వైసీపీ సభ్యుల ఆందోళనలతో గందరగోళ పరిస్థితి నెలకొంది. మండలిలో విద్యారంగ సమస్యలపై వైసీపీ వాయిదా తీర్మానం ఇచ్చింది. అయితే వాయిదా తీర్మానాన్ని ఛైర్మన్ మోషేన్‌రాజు తిర్కరించారు. దీంతో వాయిదా తీర్మానంపై చర్చకు వైసీపీ సభ్యులు పట్టుబట్టారు. నిరుద్యోగ భృతి, ఉపాధి కల్పన , ఫీజ్ రీయింబర్స్‌మెంట్ బకాయిల చెల్లింపులపై నినాదాలు చేశారు. అంతే కాకుండా ఛైర్మన్ పోడియం వద్దకు దూసుకెళ్లి ప్లకార్డులతో నిరసనకు దిగారు వైసీపీ ఎమ్మెల్సీలు. దీంతో సభలో రచ్చ చోటు చేసుకుంది. వైసీపీ ఆందోళనపై మండలిలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై చర్చకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. షార్ట్ డిస్కషన్‌లో అన్నీ చర్చిద్దామన్నారు. రూ.4,500 కోట్ల బకాయిలు ఎందుకు పెట్టారో వైసీపీ సభ్యులు చెప్పాలని ప్రశ్నించారు. విద్యుత్ ఛార్జీలు పెంచుతారు.. వాళ్లే ధర్నా చేస్తారంటూ మండిపడ్డారు. అయితే మంత్రి చెప్పినప్పటికీ వైసీపీ సభ్యులు వెనక్కి తగ్గలేదు. దీంతో వైసీపీ సభ్యుల ఆందోళన నేపథ్యంలో ఛైర్మన్ సభను కొద్దిసేపు వాయిదా వేశారు.

## దొంగలు కాదు..ఘరానా దొంగ పన్నాగం

### వ్యాపారి ఇంట్లో చోరీకి మరో వ్యాపారి ప్లాన్
### కూపీలాగడంతో వ్యవహారం బట్టబయలు

చిత్తూరు,మార్చి12(ప్రజాజ్యోతి): చిత్తూరులో కాల్పుల ఘటనలో కీలక మలుపు చోటు చేసుకుంది. ఓ ప్రముఖ వ్యాపారి ఇంట్లో మరో ప్రముఖ వ్యాపారి దోపిడీకి పన్నాగం పన్నినట్లు పోలీసులు గుర్తించారు. చిత్తూరులోని గాంధీరోడ్డులో ఉదయం కాల్పులు కలకలం సృష్టించాయి. లక్ష్మి సినిమా హాల్ సమీపంలో ఉన్న పుష్ప కిడ్స్ వరల్డ్ యజమాని చంద్రశేఖర్ ఇంట్లోకి దొంగల ముఠా చొరబడింది. రెండు తుపాకులతో వారు గాల్లోకి కాల్పులు జరిపారు. యజమాని అప్రమత్తమై పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో వారు అక్కడికి చేరుకుని ముఠా సభ్యులను అదుపులోకి తీసుకున్నారు. తుపాకులు, బుల్లెట్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలో యజమాని చంద్రశేఖర్‌కు గాయాలయ్యాయి. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. చంద్రశేఖర్ ఇంట్లో దోపిడీకి ఎస్ఎల్వీ ఫర్నీచర్ యజమాని ముఠాను ఏర్పాటు చేసినట్లు గుర్తించారు. కర్ణాటక, ఉత్తారాదికి చెందిన దుండగులు ఈ ముఠాలో సభ్యులుగా ఉన్నారు. రబ్బర్ బు÷-లలెట్లు వినియోగించే తుపాకులతో ఇంట్లో దోపిడీకి యత్నించారు. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు.. రెండున్నర గంటల పాటు ఆపరేషన్ నిర్వహించారు. దొంగల ముఠాను అదుపులోకి తీసుకున్నారు.

## అన్నదాన సత్రం కూల్చడం అన్యాయం: లోకేశ్

అమరావతి,మార్చి12(ప్రజాజ్యోతి): బద్వేలు నియోజకవర్గంలో అన్నదాన సత్రాన్ని కూల్చడం బాధాకరమని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. కాశీనాయన అన్నదాన సత్రం కూల్చివేతపై ఆయన 'ఎక్స్' వేదికగా స్పందించారు. అటవీ నిబంధనల పేరిట కూల్చడం సరికాదన్నారు. భక్తుల మనోభావాలు గౌరవించి.. కూల్చకుండా ఉండాల్సిందని పేర్కొన్నారు. దీనికి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. సొంత నిధులతో అదే స్థలంలో అన్నదాన సత్రం పునర్నిర్మిస్తామని లోకేశ్ చెప్పారు

## కోనసీమ జిల్లాలో ఘోర ప్రమాదం

### గ్యాస్ లీకై 9మందికి అస్వస్థత

అంబేడ్కర్ కోనసీమ,మార్చి12(ప్రజాజ్యోతి): కోనసీమ జిల్లాలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. మల్కిపురం మండలం కేశనపల్లి-గొల్లపాలెం మధ్య ఓఎన్‌జీసీ గ్యాస్ లీకై తొమ్మిది మంది తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. గ్యాస్ గ్యాథరింగ్ స్టేషన్‌లో ప్రమాదవశాత్తూ ఒక్కసారిగా గ్యాస్ లీక్ అయ్యింది. ఆ సమయంలో పదుల సంఖ్యలో కార్మికులు, సిబ్బంది



అక్కడ ఉన్నారు. గ్యాస్ లీక్ కావడంతో ప్రమాద స్థలం నుంచి కొంతమంది పరుగులు తీయగా.. మరికొంతమంది లీకేజీని అరికట్టే ప్రయత్నం చేశారు.
అయితే వాసన గాఢంగా రావడంతో అది పీల్చి తొమ్మిది మంది స్పృహ కోల్పోయారు. బాధితులను తోటి సిబ్బంది హుటాహుటిన ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. కాగా, భారీగా గ్యాస్ వ్యాపించి స్థానికులు, సమీప గ్రామాల ప్రజలు సైతం ఇబ్బందులు పడ్డారు. సమాచారం అందుకున్న అమలాపురం ఆర్డీవో కొత్త మాధవి, రాజోలు సీఐ టీవీ నరేశ్ కుమార్ హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గ్యాస్ లీజేకీపై దర్యాప్త చేపట్టారు. కాగా, గ్యాస్ లీక్ ఘటన గురించి తెలుసుకున్న స్థానిక ప్రజలు తీవ్ర భయాందోళకు గురవుతున్నారు.


## బస్సులు ఢీకొన్నప్రమాదంలో ఇద్దరు మృతి

### మంత్రి జనార్దన్ రెడ్డి దిగ్భ్రాంతి

అమరావతి,మార్చి12(ప్రజాజ్యోతి): అన్నమయ్య జిల్లా రాయల్పాడు సమీపంలో రెండు ప్రైవేటు బస్సులు ఢీకొని ఇద్దరు మృతి చెందడంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన అన్నమయ్య జిల్లా ఇన్చార్జి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిప్రమాదంలో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉండటం.. 40 మందికి తీవ్ర గాయాలు కావడంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన మంత్రిక్షతగాత్రులకు మెరుగైన వైద్య సహాయం అందించాలని వైద్యాధికారులకు సూచించిన మంత్రి ప్రమాద ఘటనపై జిల్లా అధికారులను ఆరా తీసిన మంత్రిఇటువంటి ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోవడం దురదృష్టకరమని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అన్నారు.

## పోసాని లంచ్‌మోషన్ పిటిషన్ కొట్టివేత

అమరావతి,మార్చి12(ప్రజాజ్యోతి): వైకాపా నేత, సినీనటుడు పోసాని కృష్ణమురళి దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటిషన్‌ను ఏపీ హైకోర్టు కొట్టివేసింది. సీఐడీ దాఖలు చేసిన పీటీ వారెంట్‌ను కొట్టివేయాలని పోసాని దాఖలు చేసిన పిటిషన్‌పై ఉన్నత న్యాయస్థానంలో విచారణ జరిగింది. పోసానిని ఇప్పటికే పీటీ వారెంట్‌పై కర్నూలులో అదుపులోకి తీసుకున్నట్లు పబ్లిక్ ప్రాసిక్యూటర్ (పీపీ) కోర్టుకు తెలిపారు. మంగళగిరి మేజిస్ట్రేట్ ఎదుట పోసానిని ప్రవేశపెట్టేందుకు కర్నూలు నుంచి తీసుకొస్తున్నారని పీపీ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. వాదనలు విన్న ధర్మాసనం.. పోసాని లంచ్ మోషన్ పిటిషన్‌ను కొట్టివేసింది.



# దశలవారీగా ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలు

### ఫీజుల చెల్లించకుండా బకాయి పెట్టిన జగన్ ప్రభుత్వం
### మండలిలో స్వల్పకాలిక చర్చలో మంత్రి లోకేశ్ హామీ

అమరావతి,మార్చి12(ప్రజాజ్యోతి): ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను దశలవారీగా చెల్లిస్తామని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. పీజీ విద్యార్థులకు గత ప్రభుత్వం తొలగించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ ను తిరిగి తీసుకువస్తామని ప్రకటించారు. గత ప్రభుత్వమే బకాయిలు పెట్టిందని, దీనిపై చర్చించేందుకు సిద్ధమని సవాల్ చేశారు. సభలో చర్చించకుండా వైకాపా సభ్యులు బయటకు వెళ్లిపోయి తోకముడిచారని ఎద్దేవా చేశారు. విద్యాశాఖలో సంస్కరణలపై శాసన మండలిలో స్వల్ప వ్యవధి చర్చ జరిగింది. ఈ సందర్భంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ సమాధానం ఇచ్చారు. జీవో 117 వల్ల 12 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు దూరమయ్యారని లోకేశ్ ఆందోళన వ్యక్తం చేశారు. టీచర్లపై గతంలో పెట్టిన కేసులన్నింటినీ మాఫీ చేసే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుందని హామీ ఇచ్చారు. టీచర్లకు యాప్‌ల భారం తగ్గిస్తున్నామని, నోట్ బుక్‌లు, పుస్తకాలు, బెల్టులు, బ్యాగ్‌లు, చిక్కీల పైనా గత సీఎం జగన్ తన ఫొటో ముద్రించుకోగా.. ఇకపై ప్రభుత్వ ముద్రతోనే పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. పార్టీ రంగుల్లేకుండా సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరుతో విద్యా కిట్లు ఇస్తామన్నారు. పిల్లలకు యూనిఫాంలు మార్చి.. నాణ్యమైనవి ఇస్తున్నామన్నారు. భారం లేకుండా పుస్తకాల సంఖ్య తగ్గించినట్లు తెలిపారు. పుస్తకాలు, బ్యాగ్‌లపై ప్రభుత్వ లోగో ఉంటుంది కానీ, సీఎం, ఉప ముఖ్యమంత్రి, మంత్రి ఫొటోలు ఎక్కడా పెట్టలేదన్నారు. రాబోయే 5 ఏళ్లలో చిక్కీల కింద రూ. 240 కోట్లు, కోడి గుడ్లపై రూ.144 కోట్లు ప్రభుత్వం సేవ్ చేస్తుందని, చాలా పారదర్శకంగా టెండర్లు పిలిచి ప్రభుత్వ సొమ్ము ఆదా చేశామన్నారు.
ప్రతి గ్రామానికి మోడల్ ప్రైమరీ స్కూల్‌ను ఏర్పాటు చేయాలనేది లక్ష్యమన్నారు. 1 క్లాస్ 1 టీచర్ విధానాన్ని అమలు చేయాలన్నది లక్ష్యమని, కేజీ నుంచి పీజీ వరకు సిలబస్ మానిటరింగ్ చేస్తామన్నారు. పుస్తకాల్లో ప్రతి ఛాప్టర్‌కు క్యూఆర్ కోడ్ అమలు చేస్తున్నామన్న లోకేశ్.. ప్రతి శనివారం 'నో బ్యాగ్ డే' గా అమలు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. అమరావతిలో ప్రపంచస్థాయిలో టీచర్ ట్రైనింగ్ అకాడమీ ఏర్పాటు చేయాలని ప్రయత్నిస్తున్నామన్నారు. రాష్ట్ర చరిత్రలో తొలిసారి సీనియారిటీ జాబితాను ప్రకటించామని, జాబితాపై అభ్యంతరాలు తీసుకున్న తర్వాత ఆన్‌లైన్ చేస్తామన్నారు. టీచర్ ట్రాన్స్‌ఫర్ యాక్టును అమలు చేస్తామని, డీఎస్సీ నోటిఫికేషన్ తప్పకుండా విడుదల చేస్తామన్నారు. ఈ ఏడాదిలోపే ఉపాధ్యాయులను నియమించే బాధ్యత తీసుకుంటామన్నారు.



## ముడి ఉక్కు ఉత్పత్తిలో రెండవ అతిపెద్ద దేశంగా భారత్

### కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు

న్యూఢిల్లీ,మార్చి12(ప్రజాజ్యోతి): ముడి ఉక్కు ఉత్పత్తిలో ప్రపంచంలో భారతదేశం రెండవ అతిపెద్ద దేశంగా అవతరించడం ఆనందంగా ఉందని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ



అన్నారు. న్యూ ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ లో నిర్వహించిన నూతన స్టీల్ సెక్టార్‌లో పరిశోధన, అభివృద్ధి, స్టీల్ రీసెర్చ్ అండ్ టెక్నాలజీ మిషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఆర్టీఎంఐ) వెబ్-పోర్టల్‌లో స్టీల్ కొల్లాబ్ ప్లాట్ ఫారాంను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర సహాయ మంత్రి మాట్లాడుతూ.. స్టీల్ పరిశ్రమ రంగంలో సాధించిన అభివృద్ధి గురించి చర్చించడం ఆనందంగా ఉందన్నారు. నూతన స్టీల్ సెక్టార్‌లో ఎస్ఆర్టీఎంఐ వెబ్-పోర్టల్‌లో స్టీల్ కొల్లాబ్ ఎ÷-లాట్ ఫారమ్‌ను విజయవంతంగా ప్రారంభించడం ద్వారా ఉక్కు తయారీలో నూతన ఆవిష్కరణలు, స్థిరత్వం, సాంకేతిక పురోగతిని ప్రోత్సహించడానికి ప్రధాన మోడీ నాయకత్వంలో బలమైన పునాదిని వేశామని శ్రీనివాస వర్మ పేర్కొన్నారు. అయితే, 2020-21 ఆర్థిక సంవత్సరం నుంచి ఉక్కు డిమాండ్ తో జీడీపీ వృద్ధిని అధిగమించింది.. ఇది ఆర్థికాభివృద్ధిలో కీలకమని కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ పేర్కొన్నారు. స్టీల్ రంగ వృద్ధిలో స్థిరత్వాన్ని సాధించడమే ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ కింద ఆర్థిక సహాయం, ప్రోత్సాహకాలు ఈ రంగం అభివృద్ధికి ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. ఎస్ఆర్టీఎంఐ వెబ్ సైట్ ద్వారా ఆసక్తిగల వాటాదారులను, ఈ రంగం అభివృద్ధికి సహకరించడానికి ఆహ్వానిస్తుండటంతో పాటు నూతనంగా ప్రారంభించిన మూడు ఆర్అండ్ డీ పథకాలు స్టీల్ రంగ అభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయని శ్రీనివాస వర్మ చెప్పుకొచ్చారు.

## జగన్ హయాంలో లింశాతం ఫీజు రియంబర్స్‌మెంట్

### ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

చిత్తూరు,మార్చి12(ప్రజాజ్యోతి): ఎన్నో ఆశలు పెట్టుకొని దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం తీసుకు వచ్చారని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో 90 శాతం విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ పంపిణీ చేశారని.. ఇప్పుడు పిల్లలు కాలేజీలు మానేసి పంట పొలాలకు వెళు తున్నారని మండిపడ్డారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై వైసీపీ పోరు కొనసాగిస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు పాలన చేస్తోందని, దీనికి పర్యవసానం చెల్లించక తప్పదని పెద్దిరెడ్డి హెచ్చరించారు. మారుతి నగర్లో వైసీపీ పార్టీ ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా పార్టీ జెండాను ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ఆవిష్కరించారు. 'వైసీపీ 14 ఏళ్లు పూర్తి చేసుకుని 15వ ఏట అడుగు పెడుతోంది. ఎన్నో ఆశలు పెట్టుకొని దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం తీసుకువచ్చారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో 90 శాతం విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ పంపిణీ చేశారు. ఇప్పుడు పరిస్థితి అలా లేదు. పిల్లలు అందరూ కాలేజీలు నిపిలిపి వేసి పంట పొలాలకు వెళు తున్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై పోరు కొనసాగిస్తున్నాము. యువతకు 3 వేల రూపాయలు నిరుద్యోగ భృతి ఇస్తామని మోసం చేశారు, ప్రతి విద్యార్థికి పది నెలల్లో ముప్పై వేలు ఇవ్వాలి. మహిళా సంఘాల అకౌంట్స్ 50 శాతం నిర్వీర్యం అయిపోయాయి. ఈ ప్రభుత్వం కక్ష సాధింపు పాలన చేస్తోంది. దీనికి పర్యవసానం చెల్లించక తప్పదు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పోరులో ప్రతి ఒక్కరూ



భాగస్వామ్యం కావాలి' అని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు.

## వర్రా రవీందర్‌రెడ్డికి14 రోజుల రిమాండ్

జగ్గయ్యపేట,మార్చి12(ప్రజాజ్యోతి): వైకాపా సోషల్ మీడియా కార్యకర్త వర్రా రవీందర్‌రెడ్డికి జగ్గయ్యపేట కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. కడప కేంద్ర కారాగారంలో రిమాండ్ ఖైదీగా ఉన్న రవీందర్‌రెడ్డిని ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట పోలీసులు పీటీ వారెంట్‌పై మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. వైఎస్సార్ జిల్లా పులివెందులకు చెందిన రవీందర్‌రెడ్డి గత ప్రభుత్వ హయాంలో చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లపై అసభ్యకర పోస్టులు పెట్టారనే ఫిర్యాదుల మేరకు అతనిపై పలు కేసులు నమోదయ్యాయి. ఎన్టీఆర్ జిల్లా షేర్‌మహమ్మద్‌పేటకు చెందిన ఎనికే గోపి ఫిర్యాదు మేరకు చిల్లకల్లు పోలీసులు వర్రాపై ఐటీ యాక్ట్ ప్రకారం వివిధ సెక్షన్ల కింద కేసు పెట్టారు. ఈ కేసులో భాగంగా చిల్లకల్లు పోలీసులు కడప జైలుకు వెళ్లి అదుపులోకి తీసుకున్నారు. ముందుగా కడప జైలు అధికారులు వర్రాకు వైద్యపరీక్షలు చేయించారు. అనంతరం జగ్గయ్యపేట పోలీసులకు అప్పగించారు. బుధవారం ఆయన్ను జగ్గయ్యపేట కోర్టులో ప్రవేశ పెట్టగా.. న్యాయమూర్తి 14 రోజుల రిమాండ్ వధించారు. అనంతరం జగ్గయ్యపేట సబ్‌జైలుకు ఆయన్ను తరలించారు.

## చంద్రబాబు కృషితో పోలవరం ముందుకు

### నేటికి రూ. 5052 కోట్ల నిధులు అడ్వాన్స్ గా రాబట్టాం
### మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడి

అమరావతి,మార్చి12(ప్రజాజ్యోతి): ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి



వచ్చిన వెంటనే.. చంద్రబాబు కృషితోనే పోలవరం ప్రాజెక్ట్ కు నేటికి రూ. 5052 కోట్ల నిధులు అడ్వాన్స్ గా రావడం జరిగిందని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. నాడు జగన్ ప్రభుత్వంలో కేంద్రం విడుదల చేసిన పోలవరం రియంబర్స్మెంట్ నిధులను సైతం దారి మళ్లించి ప్రాజెక్ట్ ను విధ్వంసం చేసింది అని ఆరోపించారు. నేడు డబుల్ ఇంజన్ సర్కార్ ఫలితాలు, పోలవరం పనుల ప్రగతిలో కనిపిస్తున్నాయని వెల్లడించారు. అంతర్జాతీయ నిపుణుల కమిటీ, ఎప్పటికప్పుడు సమన్వయ పర్చుకుంటుందని మంత్రి నిమ్మల చెప్పుకొచ్చారు. ఇక, 2027 డిసెంబర్ నాటికి ప్రాజెక్ట్ నిర్మాణ పనులు పూర్తి చేసేలా, డిజైన్స్ కు అనుమతులు తీసుకుంటున్నామని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. డయాఫ్రమ్ వాల్ పనులకు ప్రస్తుతం రెండు కట్టర్లను ఉపయోగిస్తూ.. 136 మీటర్ల పొడవున, 6700 చదరపు మీటర్లు నేటికి పూర్తి చేయడం జరిగింది అని చెప్పారు. ఏప్రిల్ మొదటివారం నుంచి డి వాల్ నిర్మాణానికి మూడో కట్టర్ కూడా అందుబాటులోకి రానుందన్నారు. 7 ఏళ్ల తరువాత నిర్వాసితుల బాధలను ఉపశమించడానికి.. కూటమి ప్రభుత్వం 990 కోట్ల రూపాయలను ఒకే విడతగా వారి వారి ఖాతాల్లో జమ చేయడం జరిగింది అని నీటిపారుదల శాఖ మంత్రి రామానాయుడు పేర్కొన్నారు.

# ప్రశ్నోత్తరాల్లో పలు అంశాల ప్రస్తావన

### రెవెన్యూ భూ సమస్యలే అధికమన్న మంత్రి అనగాని

అమరావతి,మార్చి12(ప్రజాజ్యోతి): ఏపీ అసెంబ్లీ సమావేశాల్లో బుధవారం సభలో ప్రశ్నోత్తరాలల్లో పలు అంశాలు ప్రస్తావనకు వచ్చాయి. సభ్యుల ప్రశ్నలకు మంత్రులు సమాధానం చెప్పారు. రెవెన్యూ సమస్యలు, భూ కబ్జాలపై ఎలాంటి చర్యలు



తీసుకున్నారనే అంశంపై సభ్యులు ప్రశ్నలు అడిగారు.
మంత్రి అనగాని సత్య ప్రసాద్ సమాధానం ఇచ్చారు. ఏపీ ప్రాంతాల్లో భూముల సర్వే జరుగుతుందో వివరించారు. భూ హక్కులు ఉన్న యజమానికి న్యాయం చేయడమే ప్రభుత్వ ఉద్దేశమని మంత్రి అనగాని సత్య ప్రసాద్ తెలిపారు. రాష్ట్రంలో రెవెన్యూ సమస్యలు ఎక్కువగానే ఉన్నాయని తెలిపారు. 2లక్షలకు పైగా ఆర్జీలు భూ వివాదాలపైనే వచ్చాయని అన్నారు. సమగ్ర భూ సర్వే జరుగుతుందని తెలిపారు. గత వైసీపీప్రభుత్వం భూ సర్వేను అవినీతి మాయంగా మార్చిందని మండిపడ్డారు.కేంద్ర ప్రభుత్వం భూ సర్వే పేరుతో మంచి నిర్ణయం తీసుకుందని మంత్రి అనగాని సత్య ప్రసాద్ తెలిపారు. జర్నలిస్టులు, ప్రజా ప్రతినిధులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సభ్యులు కొణతాల రామకృష్ణ, కాల్వ శ్రీనివాసులు అడిగారు. ఈ విషయంపై మంత్రి అనగాని సత్యప్రసాద్ సభలో మాట్లాడారు. గత జగన్ ప్రభుత్వం జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామని హడావుడి చేసిందని మంత్రి అనగాని సత్యప్రసాద్ విమర్శించారు. ఒక జీఓ ఇచ్చి చేతులు దులుపుకున్నారని మండిపడ్డారు. ప్రస్తుతం జర్నలిస్టుల హోసింగ్‌పై సీఎం చంద్రబాబు సీరియస్‌గా దృష్టి పెట్టారని తెలిపారు. ఈ విషయంపై కోర్ట్‌ల డైరెక్షన్ కూడా ఉందని



గుర్తుచేశారు. అన్ని అంశాలు దృష్టిలో పెట్టుకుని న్యాయం చేస్తామని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. ఆయిల్ పామ్ సాగుపై చర్చ జరిగింది. మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సమాధానాలు చెప్పారు. ఆయిల్ పామ్ సాగుపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని తెలిపారు. వరికి ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. ఆయిల్ పామ్ సాగు వల్ల లాభాలు కూడా వస్తాయని తెలిపారు. దీంతో పాటు డ్రిప్ ఇరిగేషన్‌పై కూడా దృష్టి పెట్టామని మంత్రి అచ్చెన్నాయుడు చెప్పారు. తలసేమియా బాధితులకు ఆర్థిక సాయంపై సభ్యులు ప్రశ్నలు అడిగారు. తలసేమియా వ్యాధిగ్రస్తులను ఆర్థికంగా అదుకోవాలని విశాఖపట్నం ఉత్తర బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు అన్నారు. తలసేమియా వ్యాధి గురించి మంత్రి సత్య కుమార్ సమాధానం చెప్పారు. తలసేమియా వ్యాధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని తెలిపారు. తలసేమియా బాధితులకు అన్ని విధాలా న్యాయం చేస్తున్నామని అన్నారు. ఆర్థికంగా పెన్షన్ సౌకర్యం కల్పించడంపై మరింత దృష్టి పెడతామని తెలిపారు. ప్రభుత్వం ఎప్పటికప్పుడు తలసేమియాపై సమీక్ష నిర్వహిస్తోందని మంత్రి సత్యకుమార్ పేర్కొన్నారు.

## పాలకొల్లు రసధుని సాహితీ సంస్థ ఆధ్వర్యంలో ఉభయ తెలుగు రాష్ట్రాల స్థాయి కవితల పోటీలు

**పాలకొల్లు. మార్చి 12. ప్రజా జ్యోతి. (కొట్టి రామం)** ఉగాది పండుగ సందర్భంగా పాలకొల్లు రసధుని సాహితీ సంస్థ ఉభయ తెలుగు రాష్ట్రాల స్థాయిలో తెలుగు కవితల పోటీలు నిర్వహిస్తున్నట్లు రసధుని సంస్థ కోశాధికారి యర్రంశెట్టి వెంకటరత్నం బుధవారం ఒక ప్రకటన లో తెలిపారు. పోటీలో పాల్గొనదల్చిన రచయితలు తమకు నచ్చిన ఏదైనా సామాజిక అంశం పై కవితను తెల్లకాగితం పై 25 వరుసలు కు మించకుండా వ్రాసి పంపాలన్నారు. తాము వ్రాసిన కవితతో పాటు విడిగా ఇది తమ స్వీయ రచన అని ఎక్కడా ప్రచురణ కాలేదని హామీ పత్రంతో పాటు పూర్తి చిరునామా, ఫోన్ నెంబర్ తో సహా వ్రాసి వాటిని కొట్టి భాస్కరరావు,అధ్యక్షులు. రసధుని సాహితీ సంస్థ వేడంగి. పోడూరు మండలం. పిన్ కోడ్ 534 265. ప.గో.జిల్లా సెల్ 8019747136 చిరునామాకు ఈ నెల 26 లోపు పోస్ట్ లో పంపించాలని తెలిపారు.ఈ పోటీలలో విజేతలకు ప్రథమ బహుమతిగా రూ.1500. ద్వితీయ బహుమతిగా రూ 1000. తృతీయ బహుమతిగా రూ.500.నగదు బహుమతులు మరో రెండు ప్రోత్సాహక బహుమతులను ఇవ్వటం జరుగుతుందన్నారు. రసధుని సాహితీసంస్థ పాలకొల్లులో నిర్వహించే ఉగాది వేడుక లో ముఖ్యఅతిధుల చేతుల మీదుగా విజేతలకు బహుమతులు అందజేస్తామని ఆయన తెలిపారు. తెలుగు భాషే తెలుగు జాతి శ్వాసగా అమ్మ ఒడి భాష, మనకు బ్రతుకు దెరువు భాషగా, ప్రభుత్వ పాలనాభాషగా నిలిచి మన ప్రాచీన భాషా సంస్కృతి చరిత్రలో శాశ్వతంగా నిలిచి ఉండాలన్న కాంక్షతో ఉగాది పండుగ సందర్భంగా ఈ తెలుగు కవితల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. రచయితలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కార్యదర్శి జె జయదుర్గారావు కోరారు.

## డ్రగ్స్ నియంత్రణకు డివైఎఫ్ఐ కృషి అభినందనీయం: మున్సిపల్ కమిషనర్




**బద్వేల్ మార్చి 12 (ప్రజా జ్యోతి న్యూస్)** మార్చి 12వ తేది నాడు భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) కడప జిల్లా కమిటీ మాదక ద్రవ్యాల నివారణకై ముద్రించిన పోస్టర్స్ ను డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం నందు మున్సిపల్ కమిషనర్ వి.వి నరసింహారెడ్డి గారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బద్వేల్ మున్సిపల్ కమిషనర్ వి.వి నరసింహారెడ్డి గారు మాట్లాడుతూ.... యువత మత్తు,మాధక ద్రవ్యాల వంటి జోలికి వెళ్ళవద్దని వాటికి దూరంగా ఉండాలన్నారు. యువత ఇటువంటి వాటి మోజులో పడి చెడు వ్యసనాలకు అలవాటు పడి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని,ఇప్పటికే జిల్లాలో గంజాయి మత్తుపదార్థాల వంటి వాటిని అరికట్టడానికి పోలీస్ యంత్రాంగం ఉక్కు పాదం మోపారని, యువత చెడు వ్యసనాల వైపు వెళ్లకుండా మంచి మార్గంలో నడిచి మంచి భవిష్యత్ వైపు అడుగులు వేయాలని, డ్రగ్స్ రహిత జిల్లాగా నిర్మిద్దామని యువత డ్రగ్స్ రహిత ఉద్యమంలో కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు. డ్రగ్స్ నివారణకై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న డివైఎఫ్ఐ యువజన సంఘానికి నాయకత్వానికి అభినందనలు తెలియజేస్తూ ఇటువంటి మత్తు పదార్థాల వంటివి వాటిని అమ్మిన కఠిన శిక్షలు అమలు చేయబడునని యువత తమ ఉజ్వాల భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని ఆ మాయలో పడవద్దని కోరుతున్నామన్నారు. యువతకు అవగాహన చైతన్య కార్యక్రమాలు నిర్వహించి యువతను చైతన్యవంతం చేయాలని కోరారు. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ... యువతను డ్రగ్స్ మత్తు పదార్థాల వంటి చెడు వ్యసనాల వైపు నుండి మంచి మార్గం వైపు నడపడం కోసం డివైఎఫ్ఐ యువజన సంఘం అవగాహన కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నామని అన్నారు రాష్ట్రంలో డ్రగ్స్ గంజాయి వంటి వాటికి యువత అలవాటు పడి నిండు జీవితాన్ని భావితరాల యువత నాశనం చేసుకుంటున్నారు యువతకు ఉద్యోగ ఉపాధ్యాయ అవకాశాలు లాంటివి లభిస్తే ఇటువంటి వాటిపైకి ఆలోచన ఉండదన్నారు. ప్రధానంగా నిరుద్యోగం సమస్యతో యువత వలసలు పోతున్నారని మరికొందరు మొబైల్స్ లో పబ్జి ఒంటికి బానిస అవడం మరికొందరు మత్తు పదార్థాలకు బానిసవుతున్నారన్నారు. ఇది ఎక్కువగా ఈ మధ్యకాలంలో చదువుకుంటున్న విద్యాసంస్థల కేంద్రాలుగా డ్రగ్స్ గంజాయి వంటివి నడుస్తున్నాయన్నారు. కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ లాంటి ఒక భారీ పరిశ్రమ వచ్చి యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తే ఈ ప్రాంతం అభివృద్ధితోపాటు యువత చెడు వ్యసనాల వంటివి వైపు వెళ్లకుండా ఉండే అవకాశం ఉంటుందన్నారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరం పాటు పడదామని వారన్నారు. ఈ కార్యక్రమంలో ముద్దుకృష్ణ. డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు షేక్ మస్తాన్ షరీఫ్, షేక్ ఆదిల్ బాషా, పట్టణ నాయకులు కె. రామకృష్ణ, ప్రసాద్ రెడ్డి, రాజు, మనోహర్, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఆర్ఎస్ఐ సతీమణికి చెక్ లను అందజేసిన జిల్లా ఎస్పీ

– పోలీసు కుటుంబాలకు అండగా ఉంటా ఎస్పీతుషార్ డూడి



**బాపట్ల జిల్లా మార్చి 12:- (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** పోలీస్ సిబ్బంది కుటుంబాలకు అండగా ఉంటామని బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ తెలిపారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో ఏఆర్ఎస్ఐ ఎమ్.సంపూర్ణ రావు మరణించినందుకు వారి సతీమణి మార్తమ్మకు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో బుధవారం ఫ్లాగ్ ఫండ్, విడో ఫండ్ చెక్ లను జిల్లా ఎస్పీ అందజేసినారు. సంపూర్ణ రావు 1991 సం.లో కానిస్టేబుల్ గా నియమితులైనారు. వివిధ పదోన్నతలు పొంది బాపట్ల జిల్లా ఏఆర్ విభాగంలో ఎస్ఐ గా విధులు నిర్వహించారు. 2025 జనవరి 10న చీరాల నుండి బాపట్లకు విధినిర్వహిణ నిమిత్తం ద్విచక్ర వాహనం పై వస్తు చీరాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జాతీయ రహదారి 216 పై జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందినారు. అతడి కుటుంబానికి అండగా ఉండేందుకు వారి సతీమణి మార్తమ్మకు విడో ఫండ్ రూ.50,000 ఫ్లాగ్ ఫండ్ రూ. 25,000/- ల చెక్కు లను జిల్లా ఎస్పీ స్వయంగా అందజేసినారు. ఏఆర్ఎస్ఐ సతీమణి, పిల్లలతో ఎస్పీ మాట్లాడారు. వారి పిల్లల చదువుల గురించి, సమస్యల గురించి ఆరాతీశారు. పోలీసు శాఖలో అంకిత భావంతో విధులు నిర్వర్తించే సిబ్బంది మరణించడం బాధాకరమని తెలిపారు అటువంటి వారి కుటుంబాలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడు అండగా ఉంటుందని పేర్కొన్నారు మనందరం ఒక పోలీసు కుటుంబమని ఏదైన సమస్య వస్తే తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు వాటిపై తక్షణం స్పందించి ఆ సమస్య పరిష్కరానికి తగిన చర్యలు తీసుకుంటామని వారికి భరోసా ఇచ్చారు. ప్రభుత్వం నుండి రావాల్సిన బెనిఫిట్స్ త్వరితగతిన అందేలా చూస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఏఓ శ్రీనివాసరావు, బి సెక్షన్ సూపర్డెంట్ కే రాధిక ఇతర అధికారులు పాల్గొన్నారు

## ఘనంగా రాజగోపాల్ రావు జయంతి వేడుకలు



**ఆమదాలవలస , ప్రజాజ్యోతి న్యూస్ :** శ్రీకాకుళం జిల్లా మాజీ పార్లమెంట్ సభ్యులు బొడ్డేపల్లి రాజగోపాల్ రావు 102 జయంతి వేడుకలను ఆమదాలవలస లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆముదాలవలస నియోజకవర్గ ఇన్చార్జ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి సనపల అన్నాజీ రావు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సనపల అన్నాజీ రావు మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లా అభివృద్ధి ప్రదాత, జిల్లా దిశా దశ మార్చిన మహానేత, అభివృద్ధి అంటే గుర్తొచ్చే మహోన్నతమైన నేత రాజ గోపాలరావు అని అన్నారు. ఆయన స్థానం ప్రతీ ఒక్కరి హృదయంలో చిరస్మరణీయం అని తెలిపారు.

## పంచాయతీ కార్యదర్శుల పని భారం తగ్గించండి

జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు పాలా శ్రీనివాస్, పాలకొల్లు పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షులు బి శివరామకృష్ణ



**పాలకొల్లు మార్చి 12 ప్రజాజ్యోతి న్యూస్ :** ఇటీవల కాలంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆ సర్వేలు ఈ సర్వేలు అంటూ మోయలేని పనిభారాన్ని పంచాయతీ కార్యదర్శులపై మోపడంతో వారు తట్టుకోలేనంత ఒత్తిడికి గురై నలిగిపోతున్నారు.కాగా వారు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై పరిష్కారం చూపవలసిందిగా, అలాగే తమపై పని భారాన్ని తగ్గించవలసినదిగా కోరుతూ వినతి పత్రాన్ని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఎన్ ఎన్ ఉమామహేశ్వరరావు కి పంచాయతీ కార్యదర్శులు అందరూ కలిసి అందించారు.ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా అధ్యక్షులు పాలా శ్రీనివాస్ మాట్లాడుతూ ఒక్క క్షణం కూడా తీరిక లేకుండా ఎంత కష్టపడి పనిచేసిన ఇంకా ఏదో ఒక పని ఉంటూనే ఉంటుందని ఈ పని భారంతో తమ కుటుంబాలను కూడా పట్టించుకోవడం మానేశామని కాబట్టి ప్రభుత్వం, పై అధికారులు గుర్తించి తాము ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం చూపించవలసిందిగా కోరుతున్నామని అన్నారు, పళ్ళు కాసిన చెట్టుకే రాళ్ల దెబ్బలు తగిలినట్లు కష్టపడి పని చేసే మా పంచాయతీ కార్యదర్శులకే ఇంకా మరిన్ని కొత్త కొత్త పనులు పురమాయిస్తూ మా నడ్డి విరిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తదనంతరం పాలకొల్లు మండలం పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు బి శివరామకృష్ణ మాట్లాడుతూ రోజువారి కార్యదర్శుల జాబ్ సార్ట్ ప్రకారం సేవలు అందించడానికి అదనపు పని భారం విఘాతం కలిగిస్తుందని తెలిపారు, నిత్యం ఏదో ఒక సర్వే చేయాలని ఆదేశాలు రావడంతో తమకు పని భారం బాగా ఎక్కువైపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామంలో ప్రజలకు నిత్యం అవసరమయ్యే కనీస సేవలను అందించలేకపోతున్నామని తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు కూడా యంత్రాలుగా చూడకుండా మనుషులుగా గుర్తించాలని కోరుతున్నామని అన్నారు.పంచాయితీ పరిధిలో ఒక సర్వేలు మాత్రమే ఉండవని పారిశుద్ధ్యం నిర్వహణ, శానిటేషన్ బాధ్యతలు, తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా చేసి సంపద సృష్టించడం, పచ్చదనం పరిశుభ్రత, డంపింగ్ యార్డ్ లను చూసుకోవడం, చెరువులు, కొబ్బరి చెట్టు పాటలు, పంచాయితీ బిల్డింగులకు సంబంధించిన అద్దెలు వసూలు చేయడం, మరీ ముఖ్యంగా ఇంటి పన్నులు కులాయి పన్నులు సకాలంలో వసూలు చేయడం, ఇలా చెప్పుకుంటూ పోతే ఇప్పటికే లెక్కలేనన్ని పనులు పంచాయతీ కార్యదర్శులపై ఉన్నాయని మరలా సర్వేల పేరుతో మమ్మల్ని అయోమయానికి గురిచేస్తూ స్థిరంగా పనిచేసుకునే వీలు లేకుండా చేస్తున్నారని కాబట్టి ప్రభుత్వ పెద్దలు, ఉన్నత అధికారులు మా కష్టాలను గుర్తించి మా సమస్యలకు పరిష్కారం చూపవలసిందిగా కోరుతున్నామని అన్నారు. వినతి పత్రం అందించిన వారిలో లింగం సత్యనారాయణ, కానూరి రాజేష్ కుమార్,డి శ్రీనివాస్, ఎస్ గాయత్రి, వి. జ్ఞాన పవన్, కె స్వాతి, కొత్తపల్లి రమణ, పి ఆర్ శంకర్ మఠం, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమం కోసమే వైకాపా

– ప్రజల వద్దకే సంక్షేమాన్ని అందించిన నాయకుడు జగన్మోహన్ రెడ్డి

– వైఎస్సార్సీపీ కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్, రాష్ట్ర కళింగ సామాజిక వర్గ అధ్యక్షులు దుంపల రామారావు







**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** ప్రజా సంక్షేమం కోసం పుట్టిన పార్టీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అని వైఎస్సార్సీపీ కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్,రాష్ట్ర కళింగ సామాజిక వర్గ అధ్యక్షులు దుంపల రామారావు అన్నారు. పొందూరు మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ జంక్షన్ వద్ద వైఎస్సార్సీపీ 15 ఆవిర్భావ దినోత్సవం వేడుకలను పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగ వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ,వైకాపా జెండాను ఆవిష్కరించారు. అనంతరం దుంపల రామారావు మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించి 15 ఏళ్ళు అవుతుందని , ప్రజా శ్రేయస్సే వైకాపా ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. గత వైఎస్సార్సీపీ ఐదేళ్ల పాలనలో అన్ని వర్గాలకు సమన్యాయం చేయడంతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారన్నారు. ప్రజల గడప వద్దకే సంక్షేమాన్ని అందించిన నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు.మరో ప్రస్థానానికి నాంది పలికిన పార్టీగా వై ఎస్ ఆర్ కాంగ్రెస్ సృష్టించిన ప్రభంజనం చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు.ఒక ఆశయంతో వందల కిలోమీటర్లు కొలిది జగన్మోహన్ రెడ్డి వేసిన అడుగు జాడలు పార్టీ జైత్రయాత్రకు నాందిగా నిలిచాయన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పుట్టి నేటికి పదిహేను వసంతాలు పూర్తి చేసుకుని పదహారవ సంవత్సరంలో అడుగు పెట్టిందని ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని పార్టీని ఏర్పాటు చేసిన ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని తెలిపారు. అధికారం ఉన్న లేకపోయినా ప్రజల కోసం ఎల్లప్పుడూ వైసిపి పార్టీ ఉంటుందని ,నేడు పార్టీ ఆవిర్భావం దినోత్సవం రోజునే కూటమి ప్రభుత్వ పాలనలో విద్యార్థులు ,నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలకు ప్రజా గొంతుకగా యువత పోరు కార్యక్రమాన్ని భారీ ఎత్తున నిర్వహిస్తూ విద్యార్థులకు అండగా నిలిచేందుకు వైసిపి పార్టీ కృషి చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ లోలుగు కాంతారావు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి తన పాలనలో ఎన్నో సంక్షేమ పథకాలను పేదల కోసం ప్రవేశ పెట్టారన్నారు. 15 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గత ఐదేళ్లలో అందించిన సంక్షేమ పథకాలతో ప్రజల గుండెలలో చిరస్థాయిగా నిలిచిందని పేరొన్నారు. ప్రజలకు మబ్బి పెట్టి మోసం చేసిన కూటమి ప్రభుత్వానికి ప్రజల తరపున వైసిపి పోరాటం చేస్తుందన్నారు. అనంతరం పొందూరు మండల పార్టీ అధ్యక్షులు పప్పల రమేష్ కుమార్ మాట్లాడుతూ దేశ రాజకీయ చరిత్రలోనే ఏ రాష్ట్రం చేయని విధంగా వైసిపి పార్టీ అభివృద్ధి, సంక్షేమాన్ని అందించిందన్నారు. రాష్ట్రంలో అన్ని మౌలిక వసతులను కల్పిస్తూ అనునిత్యం ప్రజా శ్రేయస్సు కొరకే జగన్మోహన్ రెడ్డి కృషి చేశారని తెలిపారు. ప్రజల పక్షాన పోరాటం చేసేందుకు వైసిపి ఎల్లవేళలా అండగా ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైకాపా జిల్లా అధికార ప్రతినిధి చింతాడ సత్యప్రసాద్ ,ఏ .ఎం.సి మాజీ ఛైర్మెన్ బాడాన సునీల్ ,పట్టణ పార్టీ అధ్యక్షులు గాడు నాగరాజు ,ఒకటవ ఎంపీటీసీ వడగా పద్మ ,రాష్ట్ర మహిళా సంయుక్త కార్యదర్శి కూన రమణమ్మ ,హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ మెంబర్ అల్లంశెట్టి గిరి , పెను బర్తి సర్పంచ్ ప్రతినిధి తమ్మినేని మురళీ కృష్ణ , బొడ్డేపల్లి సర్పంచ్ ప్రతినిధి బొడ్డేపల్లి రమణా రావు , పైడి నాగభూషణం, గురుగు బెల్లి శేఖర్ , కొంచాడ సర్పంచ్ ప్రతినిధి పెయ్యల తవిటి నాయుడు , గొర్లె సూర్యారావు ,మండల సర్పంచులు , ఎంపిటిసిలు,నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

### యువత ఫీజు బకాయలు కోసం వైస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు నాయుకులు కలిసి కలెక్టర్‌కి వినతిపత్రం



**కాకినాడ జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** ఈరోజు యువతపోరు కార్యక్రమంలో భాగంగా కాకినాడ కలెక్టర్ కార్యాలయం లో జిల్లా నాయకులతో ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు యువత పోరు కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు తక్షణమే ఫీజు బకాయిలు చెల్లించాలని డిమాండ్ తో జిల్లా అధ్యక్షులు దాడిశెట్టి రాజా, కాకినాడ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జిలు తో కలిసి కాకినాడ జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు.

### మహిళలు స్వయం ఉపాధి కోసం కుట్టు మిషన్లు పంపిణీ చేస్తాం

శిక్షణ కోసం మహిళలు దరఖాస్తు చేసుకోవాలి

టిడిపి జిల్లా వైస్ ప్రెసిడెంట్ కొమ్ములు కన్నబాబు





**ప్రత్తిపాడు ప్రజా జ్యోతి రిపోర్టర్. వీరబాబు** మహిళలు స్వయం ఉపాధి పొందేందుకు కూటమి ప్రభుత్వం కుట్టు మిషన్లు పంపిణీ చేయడం జరుగుతుందని టిడిపి జిల్లా వైస్ ప్రెసిడెంట్ కొమ్ములు కన్నబాబు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ ఆదేశాల మేరకు బుధవారం స్థానిక టిడిపి పార్టీ ఆఫీసులో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు వెంకట్రావు, ఫకీర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం బీసీ కార్పొరేషన్ ద్వారా అర్థికముగా వెనుకబడిన మహిళలకు స్వయం ఉపాధి పథకం క్రింద కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టిందని తెలిపారు. టైలరింగ్ లో ఆశక్తి గల మహిళలందరూ స్థానిక సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మహిళలకు టైలరింగ్ లో నిష్ణాతులైన వారితో శిక్షణ ఇప్పించి, అనంతరం ఉచితముగా కుట్టు మిషన్లు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ పథకానికి మహిళలు 18 నుండి 50 సంవత్సరాల మధ్య వయస్సు వారై ఉండాలి. తెల్ల రేషన్ కార్డు కలిగి ఉండాలి. క్యాస్ట్ సర్టిఫికెట్ తోపాటు ఆధార్ కార్డు, మొబైల్ నంబర్ కలిగి ఉండాలన్నారు. అలాగే ఎమ్మెల్యే సత్య ప్రభ కృషితో శాంతి ఆశ్రమంలో విద్యుత్ సబ్ స్టేషన్ మ%శీ%జూరు అయిందన్నారు. ఈ కార్యక్రమంలో సుబ్బారెడ్డి సాగర్ చైర్మన్ ఇళ్ళ అప్పారావు, రో0గల సత్తిబాబు, బొల్లు కొండబాబు , మిరియాల శ్రీను, అడ్డాల త్రిమూర్తులు, కొట్టేటి అబ్బులు, వనపర్తి నాగేశ్వరావు , దాట్ల అప్పన్నబాబు , దాట్ల కృష్ణబాబు , బొల్లు వెంకటేశ్వరరావు , తూము కొండబాబు, జువ్విన తిరుపతిరావు, రావూరి తాతాజీ, మదినే దొరబాబు, సుంకర సోమరాజు, పోలిశెట్టి శ్రీను, సారిపల్లి లోకేష్, దాకరపు కృష్ణ, పోల్నాటి భగవాన్, సుందరపల్లి రమణ, సింగిడి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే సత్య ప్రభను ఫోన్లో పరామర్శించిన మంత్రి లోకేష్, ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభను రాష్ట్ర మంత్రి నారా లోకేష్, రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ లు బుధవారం ఫోన్లో పరామర్శించారు. ఇటీవల స్వల్ప అనారోగ్యంతో కాకినాడలో ప్రైవేట్ హాస్పటల్లో శస్త్ర చికిత్స చేయించుకున్న ఎమ్మెల్యే సత్య ప్రభ ఆరోగ్యం గురించి ఫోన్లో వివరాలు అడిగి తెలుసుకుని, తగిన విశ్రాంతి తీసుకోవాలని, జాగ్రత్తగా ఉండాలని సూచించారు

### నేడు ఉపాధి హామి పథకం పై సామాజిక తనిఖీ కార్యక్రమం

– ప్రజాప్రతినిధులు అధికారులు హాజరు కావాలి

– ఏపిఓ పైల శ్రీనివాస రావు



**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్:** పొందూరు మండలానికి సంబంధించి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం పై మండల పరిషత్ కార్యాలయంలో 16వ సామాజిక తనిఖీ పై ప్రజా వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఏ.పి. ఓ పైల శ్రీనివాస రావు తెలిపారు. తేదీ 1-04-2023 నుండి 31-3-2024 వరకు పొందూరు మండలంలో 29 పంచాయతీలలో 2023-24 ఆర్థిక సంవత్సరంలో జరిగిన పనులపై సామాజిక తనిఖీ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్.ఆర్.ఈ.జి.ఎస్ ,వివిధ విభాగాల సమన్వయంతో జరిగిన ఈ పనులపై చర్చిస్తామని తెలిపారు. ప్రజాప్రతినిధులు , అధికారులు కార్యక్రమానికి హాజరు కావాలని పిలుపునిచ్చారు.

## పేకాట రాయుళ్లకు వణుకు పుట్టిస్తున్న బాపట్ల జిల్లా పోలీసులు

– డ్రోన్‌ల సహాయంతో అసాంఘిక కార్యకలాపాలకు చెక్



**బాపట్ల జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించబోమని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీయస్ హెచ్చరించారు. జిల్లా పోలీస్ యంత్రాంగం ఎస్పీ ఆదేశాలతో అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చెయ్యడానికి నిర్మానుష్యమైన ప్రదేశాలలో నిఘా ఉంచడం కోసం డ్రోన్ లను వినియోగిస్తున్నారు. డ్రోన్ ఫుటేజ్ ఆధారంగా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించేవారిని, పేకాట, కోడి పందాలు ఇతర జూద క్రీడలు ఆడే ప్రదేశాలను, అసాంఘిక కార్యకలాపాలు జరిగే ప్రదేశాలను గుర్తించి ఆ ప్రదేశాలకు చేరుకొని నిందితులను అదుపులోకి తీసుకుంటున్నారు. ఈ క్రమంలో బాపట్ల జిల్లా చుండూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని యడ్లపల్లి గ్రామంలోని మారుమూల ప్రదేశంలో పేకాట ఆడుతున్నారన్న సమాచారం చుండూరు ఎస్సై రహిమాన్ కు తెలిసింది. వారి సిబ్బందితో ఆ ప్రదేశానికి చేరుకున్నారు. మారుమూల ప్రాంతం చెట్లతో నిండి ఉండడంతో పేకాట ఆడుతున్న ప్రదేశాన్ని గుర్తించడం కష్టతరంగా మారింది. దానితో ఆ ప్రాంతంలో డ్రోన్ ను ఎగురవేసి దట్టమైన చెట్ల మధ్య పేకాట ఆడుతున్న వారిని గుర్తించి 10 మందిని అదుపులోకి తీసుకోవడం జరిగింది. ఈ ఘటనతో ఎక్కడ పేకాట ఆడాలన్న పోలీసులు పట్టుకుంటారనే వణుకు పేకాట రాయుళ్లలో మొదలయింది. దీనికి తోడు జిల్లాలో ఎవరైనా అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించబోమని జిల్లా ఎస్పీ హెచ్చరించడంతో వారిలో మరింత ఆందోళన ఉండటం తెలుస్తుంది

## హేమంత్ రాజుకు భార్య వియోగం

## పలు మీడియా సంఘాలు సంతాపం తెలియజేశారు

"సంతాపం తెలియజేసిన వారందరికీ నా హృదయపూర్వక నమస్కారాలు హేమంత్ రాజు





**ప్రజాజ్యోతి న్యూస్, జీలుగుమిల్లి** జీలుగుమిల్లి మండల కేంద్రంలో వంకవారి గూడెం గ్రామం లో నివసిస్తున్నటువంటి హేమంత్ రాజు, డిజిటల్ మీడియాలో పనిచేస్తున్న తెల్లం హేమంత్ రాజు భార్య వెంకట్ లక్ష్మి (25) బ్రెయిన్ క్యాన్సర్ తో మృతి చెందినట్లు రాజు తండ్రి సిపి ఎం మండల కార్యదర్శి తెల్లం దుర్గారావు చెప్పారు. ఆయన కథనం ప్రకారం రాజు భార్యకు బ్రెయిన్ క్యాన్సర్ సోకిందని గత సంవత్సరం కాలం నుండి కార్పొరేట్ సంస్థలలో కూడా వైద్యం చేయించామని చెప్పారు. నిన్న రాత్రి ఆమె అస్వస్థకు గురవడంతో ఏలూరు ఆసుపత్రికి తీసుకెళ్లామని చెప్పారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఈరోజు తెల్లవారుజామున మృతి చెందినట్లు చెప్పారు. రాజుకు సంవత్సరం పాప కూడా ఉన్నట్లు చెప్పారు. విలేకరు హేమంత్ రాజు భార్య మృతి చెందడంతో జంగారెడ్డిగూడెం, జీలుగుమిల్లి మండలాల్లోని పలురు యూనియన్ సభ్యులు పాల్గొన్నారు . జీలుగుమిల్లి మండలంలోని జగదాంబ ప్రెస్ క్లబ్ గ్రూపు సభ్యులు సంతాపం తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో మద్ది శెట్టి ఏసుబాబు, కూరాకుల రామాంజనేయులు, కార్యవర్గ సభ్యులు ఉన్నారు. సిపిఐ, సిపిఎం, ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు సంతాపం తెలిపారు. సిఐటియు నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని సంతాపం తెలిపారు. బిజెపి మండల కార్యదర్శి ఎన్ లక్ష్మణ్, సిఐటియు నాయకులు కొండలరావు, టిడిపి నాయకులు, జనసేన నాయకులు, సంతాపం తెలిపిన వారిలో ఉన్నారు.

## రిపోర్టర్ హేమంత్ రాజు కుమార్తె మల్లేశ్వరి 2 సం-15 సంవత్సరాలు వచ్చే వరకు నెలకు 1000 దాతలు విరాళం

– "చిన్నయ్య సూరి హెచ్‌పి గ్యాస్ ఏజెన్సీ పాస్టర్

– "చిన్నయ్య సూరి కుమారుడు బట్టు సుధాకర్



**ప్రజాజ్యోతి న్యూస్/ జీలుగుమిల్లి** జీలుగుమిల్లి మండలం కేంద్రంలో వంకవారి గూడెంకు, చెందినటువంటి తెల్లం హేమంత్ రాజు రిపోర్టర్, భార్య నిన్న మరణించడం జరిగింది, విషయం తెలుసుకున్న జీలుగుమిల్లి, చిన్నయ్య సూరి, హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీ పార్ట్నర్, చిన్నయ్య సూరి కుమారుడు, బట్టు సుధాకర్, రిపోర్టర్ హేమంత్ రాజ్, కుమార్తె మల్లేశ్వరి,2 సంవత్సరాలు కి, 15 సంవత్సరాల వచ్చేవరకు నెలకు 1000/- రూపాయలు చొప్పున పిక్స్ డిపాజిట్ చేస్తామని వారి కుటుంబ సభ్యులకు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో నంబూరి శ్రీనివాసరావు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సిరి బత్తుల సీతారామయ్య, సిఐటియు నాయకులు చిట్టి బొమ్మ కొండలరావు, సిపిఎం నాయకులు. గుడిల్లి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి సయ్యద్ హఖాని సాహెబ్ ఉర్సు

– ఉర్సు ఉత్సవానికి ముస్తాబైన దర్గా



**నాగర్ కర్నూల్, జిల్లా ఈ 13 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామంలో వెలసిన "హజరత్ ఖ్వాజ సయ్యద్ హఖాని సాహెబ్ చిస్తి వ ఖాద్రి,వ మీర్జాయి"ఉర్సు ఉత్సవాలు 13 వ,తేది (గురువారం )నుండి ప్రారంభ మవతున్నట్లు దర్గా నిర్వహకులు ఒక ప్రకటన లో తెలిపారు. 13వ తేదీ (గురువారం) రాత్రి 10 గంటలకు గంధం తో పాటు దర్గా లో పుష్ప అలంకరణ,ప్రత్యేక ఖావ్వలి కార్యక్రమాలు, 14వ తేది (శుక్రవారం) దీపారాధన, ఖావ్వలి,పుష్ప అలంకరణ, 15వ,తేది (శనివారం) ఖత్మే ఫాతెహా, ఖావ్వలి, దర్గాలో చాదర్‌ల సమర్పణ అనంతరం తీర్థ ప్రసాదాల వితరణ కార్యక్రమాలుంటాయని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను జయప్రదం చేయాలని నిర్వహకులు తెలిపారు.

# ప్రభంజనంలా యువత పోరు

– కదంతొక్కిన వైకాపా శ్రేణులు – విజయవంతం యువత పోరు కార్యక్రమం

– పేద విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేస్తున్న కూటమి సర్కార్

– నిరుద్యోగ యువతకు మిగిలిన నిరాశ







**శ్రీకాకుళం ,ప్రజా జ్యోతి న్యూస్ :** విద్యార్థులు, నిరుద్యోగులను దగా చేస్తున్న కూటమి ప్రభుత్వం తీరును నిరసిస్తూ వైకాపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు శ్రీకాకుళం లో వైకాపా శ్రేణులు నిర్వహించిన యువత పోరు కార్యక్రమం విజయవంతంగా జరిగింది. వేలాది మంది నిరుద్యోగ యువకులు, వైకాపా శ్రేణులు, అభిమానులు అధిక సంఖ్యలో తరలివచ్చి కలెక్టరేట్ ను ముట్టడించి ,ఆరుబయట భారీ ధర్నా చేపట్టారు. వైకాపా జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్, మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం, మాజీ మంత్రి సీదిరి అప్పల రాజు , జెడ్పీ చైర్ పర్సన్ పిరియ విజయ , ఎమ్మెల్సీ నర్తు రామారావు , మాజీ ఎమ్మెల్యే లు రెడ్డి శాంతి , గొర్లె కిరణ్ కుమార్ , వైఎస్సార్సీపీ కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్, రాష్ట్ర కళింగ సామాజిక వర్గ అధ్యక్షులు దుంపల రామారావు, ఆమదాలవలస నియోజకవర్గ సమన్వయ కర్త చింతాడ రవికుమార్ , పేరాడ తిలక్ ,వైకాపా యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవి నాగ్ ,అభిమానులు , కార్యకర్తలు , విద్యార్థులు , నిరుద్యోగులతో పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. జ్యోతి రావు బాపులే విగ్రహం నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ గా నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను తక్షణమే చెల్లించాలని డి ఆర్ ఓ వేంకటేశ్వర రావు కు వినతి పత్రం అందజేశారు. పేద విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేసేలా ప్రవర్తిస్తున్న కూటమి ప్రభుత్వ తీరును మార్చుకోవాలని అన్నారు. ప్రజా సంక్షేమం,అభివృద్ధి పై దృష్టి సారించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా జిల్లా అధికార ప్రతినిధులు కోట గోవింద రావు, చింతాడ సత్యప్రసాద్ ,పొందూరు మండల పార్టీ అధ్యక్షులు పప్పల రమేష్ కుమార్, పట్టణ పార్టీ అధ్యక్షులు గాడు నాగరాజు, జిల్లా వైకాపా నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, నిరుద్యోగులు, అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా వైస్సార్సీపీ ఆవిర్భావ దినోత్సవం వేడుక

– పార్టీ జెండా ఆవిష్కరించిన మాజీమంత్రి శ్రీరంగనాధారాజు





**పోడూరు, మార్చి 12,ప్రజాజ్యోతి న్యూస్.** పశ్చిమగోదావరి జిల్లా ఆచంట నియోజకవర్గం పోడూరు మండలం తూర్పు పాలెం కార్యాలయములో బుధవారం వైస్సార్ కాంగ్రెస్ పార్టీ 15 వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగానిర్వహించారు. మాజి మంత్రి చెరుకువాడ శ్రీ రంగనాథ రాజు ముందుగా పార్టీ జెండాను ఆవిష్కరించి అందరికీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రంగరాజు మాట్లాడుతూ 15 ఏళ్ల పార్టీ ప్రస్థానంలో కష్టసుఖాల్లో అండగా నిలుస్తూ పార్టీ వెంట నడుస్తున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు అని తెలియజేసినారు. ఈ కార్యక్రమానికి పార్టీ ముఖ్య నాయకులు, జెడ్పిటిసిలు, ఎంపీపీలు, సర్పంచులు, వివిధ హోదా కలిగిన ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. కార్యక్రమము అనంతరం భీమవరం జిల్లా కలెక్టర్ ఆఫీస్ కు ర్యాలీగా బయలుదేరి విద్యార్థులు, నిరుద్యోగులు పక్షాన నిలుస్తూ నిరసన చేసి కలెక్టర్ కు వినతిపత్రం అందజేయడం కోసం ర్యాలీగా బయలుదేరి వెళ్లారు.

## ధర్మవరంలో వైసిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ముదునూరి మురళి కృష్ణం రాజు





**ప్రత్తిపాడు ప్రజా జ్యోతి రిపోర్టర్ వీరబాబు** పేద ప్రజల సంక్షేమం వైయస్సార్ కాంగ్రెస్‌తో సాధ్యమవుతుందని ప్రతిపాడు నియోజకవర్గ వైసిపి నేత ముదునూరి మురళీ కష్ణంరాజు అన్నారు. బుధవారం మండలంలోని ధర్మవరం గ్రామంలో వైసీపీ 15వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మురళి రాజు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు వైసీపీ ప్రభుత్వంలోనే సంక్షేమ పథకాలు అందేవని కూటమి ప్రభుత్వం అమలు కాని హామీలతో అధికారం చేపట్టి ప్రజలను మోసం చేసిందన్నారు. ఈ వేడుకల్లో వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు. అనంతరం యువత పోరు కార్యక్రమంలో భాగంగా జిల్లా అధ్యక్షుడు దాడిశెట్టి రాజా పిలుపుమేరకు కాకినాడ కలెక్టరేట్ వద్ద జరిగిన ధర్నా కార్యక్రమంలో జిల్లా నాయకులతో పాటు మురళి రాజు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయం కాకినాడ, 14వ తేదీన ట్రాఫిక్ మళ్లింపు

**కాకినాడ జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్,** ఈరోజు సాయంత్రం కాకినాడ జిల్లా ఎస్పీ గారు చిత్రాడలోని జనసేన ఆవిర్భావ దినోత్సవ సభ జరిగే ప్రాంగణమును గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ నాదెండ్ల మనోహర్ మరియు శ్రీ కందుల దుర్గేష్ గారు, కాకినాడ జిల్లా కలెక్టర్ గారితో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం పత్రిక విలేకరులతో మాట్లాడుతూ ఈ ట్రాఫిక్ మళ్లింపు విషయాలను తెలియచేశారు.ది.వి. 14.03.2025 తేదీ ఉదయం 11.00 గంటల నుండి రాత్రి 11.00 గంటల వరకు జనసేన పార్టీ 12వ ఆవిర్భావ వేడుకలు పిఠాపురం మండలం చిత్రాడ గ్రామంలో %వాదీ ఎవత్‌బతీవం% వద్ద నిర్వహించబడుతున్నాయి. ఈ సందర్భంగా జనసేన పార్టీ వ్యవస్థాపకులు మరియు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గారు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనేకమంది ప్రముఖులు హాజరుకానున్నారు. భద్రతా కారణాలతో పాటు ట్రాఫిక్ సౌకర్యార్థం ట్రాఫిక్ మళ్లింపు ఏర్పాట్లు చేయబడినవి.

**పార్కింగ్ ఏర్పాట్లు:**

సభ ప్రాంగణానికి రానున్న వాహనాల కోసం చిత్రాడ గ్రామ పరిసరాలలో 9 పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయబడ్డాయి. కాకినాడ వైపు 5 పార్కింగ్ స్థలాలు మరియు పిఠాపురం వైపు 4 పార్కింగ్ స్థలాలు గుర్తించబడినవి.

**చిత్రాడ పార్కింగ్ స్థలాలకు వెళ్ళే మార్గాలు:**

1 (ఖ, ఎ, ఎ, ఎ, వ%) లకు గుంటూరు జిల్లా, తెనాలి, కృష్ణా, పశ్చిమగోదావరి, డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాల నుండి వచ్చే వాహనాలు ఉప్పలంక బైపాస్, చీడిగ గ్రామం, ఇంద్రపాలెం, కెనాల్ రోడ్డు, సామర్లకోట, 3 లైట్స్ జంక్షన్, ముత్త గోపాలకృష్ణ పై ఓవర్ బ్రిడ్జి, సర్పవరం జంక్షన్, అచ్చంపేట జంక్షన్ మీదుగా చిత్రాడ సభ ప్రాంగణానికి చేరుకోవాలి.%ఎ. 2 (ఖ, ఎ, ఎ, ఎ%) లకు ఉత్తర కోస్తా జిల్లాలు (విశాఖపట్నం, అనకాపల్లి, %ూూా=%) నుండి వచ్చే వాహనాలు కత్తిపూడి, పిఠాపురం మీదుగా సభ ప్రాంగణానికి చేరుకోవాలి. %జు+% జిల్లా, ఏలూరు జిల్లా, %చీ=% జిల్లా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు మరియు రాయలసీమ జిల్లాల నుండి వచ్చే వాహనాలు %ూణదీ% రోడ్, రాజానగరం, రంగంపేట, సామర్లకోట, పిఠాపురం మీదుగా సభ ప్రాంగణానికి చేరుకోవాలి.

**ప్రధాన మార్గాల్లో ట్రాఫిక్ మళ్లింపు:**

1.కాకినాడ, కోనసీమ నుండి విశాఖపట్నం వెళ్లే వాహనాలు కాకినాడ-ఇంద్రపాలెం వంతెన, కెనాల్ రోడ్డు, సామర్లకోట, కిర్లంపూడి, ప్రత్తిపాడు మీదుగా %చీఎ%-16 కు మళ్లించబడతాయి. 2. విశాఖపట్నం నుండి కాకినాడ, కోనసీమ జిల్లాలకు వచ్చే వాహనాలు కత్తిపూడి నుండి ప్రత్తిపాడు, కిర్లంపూడి, సామర్లకోట, కాకినాడ (కెనాల్ రోడ్డు) మీదుగా మళ్లించబడతాయి. 3.విశాఖపట్నం నుండి కాకినాడ జిల్లా మీదుగా చెన్నై వెళ్లే వాహనాలు %చీఎ%16 లో యధావిధిగా ప్రయాణించవచ్చు. 4.చెన్నై నుండి కాకినాడ జిల్లా మీదుగా విశాఖపట్నం వెళ్లే వాహనాలు %చీఎ%16 లో యధావిధిగా ప్రయాణించవచ్చు.

## విద్యార్థులు నేర్చుకున్న విషయాలను నిజ జీవితంలో ప్రయోగించి సమాజానికి ఉపయోగపడేలా చేయాలి

– జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్





**గద్వాల మార్చి 12 (ప్రజాజ్యోతి ప్రతినిధి):**విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో సెమినార్లు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని,పరిశోధనా ఆసక్తిని పెంపొందించుకుని సమాజానికి ఉపయోగపడేలా విద్యను ఆచరణలో పెట్టాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని మహారాణి ఆదిలక్ష్మీ దేవమ్మ ప్రభుత్వ కళాశాల నందు వృక్షజీవితం మరియు మానవ సంక్షేమంపై జీవ విజ్ఞాన దృక్పథాలు పై ఒక రోజు జాతీయ సెమినార్ నిర్వహించగా,జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు ప్రేరణనిచ్చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులు పుస్తకాలలో నేర్చుకునే విషయాలను నిజజీవితంలో ప్రయోగించి, సమాజానికి ఉపయోగపడేలా చేయాలన్నారు. ఇలాంటి సెమినార్లను పూర్తిగా ఉపయోగించుకుని, కొత్త విషయాలు నేర్చుకోవాలన్నారు.మొక్కలు మానవ సంక్షేమానికి అనేక విధాలుగా ఉపయోగపడతాయని, ముఖ్యంగా ఔషధ గుణాలు కలిగిన మొక్కలపై పరిశోధనలు చేయడం,కొత్త విషయాలు నేర్చుకోవడం మరియు ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం ఎంతో అవసరమని తెలిపారు. మొక్కల నుండి వృద్ధి చెందే ఉత్పత్తులను శాస్త్రీయంగా పరిశోధనలు చేసి గుణాత్మకమైన ఆహారాన్ని అభివృద్ధి చేయవచ్చని తెలిపారు.గద్వాల్ నుంచి ఎస్బీఐ ఛైర్మన్ లాంటి గొప్ప వ్యక్తులు వచ్చినట్లు, భవిష్యత్తులో ఇక్కడి విద్యార్థులు కూడా ఉన్నత స్థానాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని, క్రమశిక్షణతో కష్టపడి, భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడే విధంగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు.కళాశాల పేరును మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లి,మీరు ఇతరులకు రోల్ మోడల్‌గా నిలిచేలా కృషి చేయాలన్నారు. అనంతరం సెమినార్‌లో పోస్టర్ ప్రదర్శన చేసిన విద్యార్థులకు మెమెంటోలు అందజేశారు.ఈ కార్యక్రమంలో డా.స్వర్ణ లత బోటనిస్ట్,బొటానికల్ సర్వే ఆఫ్ ఇండియా, డా.ఎస్.ఖలందర్ బాషా ప్రిన్సిపాల్,డా.సుదీర్ కుమార్, సహ వ్యవస్థాపకులు బయోజెనిక్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్,డా.చంద్ర శేఖర్ వ్యవస్థాపకులు చందు బయాలజీ క్లాసెస్,డా.ఎస్. కర్నాకర్ కన్వీనర్ %డ% విభాగాధిపతి బోటనీ విభాగం, ఏ.రాధిక,ఐ.క్యూ.ఎ.సి కోఆర్డినేటర్ తదితరులు పాల్గొన్నారు.

## భారత్-పాక్ సరిహద్దుల్లో విద్యుత్ ప్రాజెక్టు

### సభలో చర్చ. .ప్రభుత్వ తీరుకు నిరసనగా వాకౌట్

న్యూఢిల్లీ,మార్చి12(ప్రజాజ్యోతి): భారత్, పాకిస్తాన్ సరిహద్దుకు చేరువలో పునరుపయోగ విద్యుత్ ప్రాజెక్టుకు అనుమతి మంజూరుపై బుధవారం లోక్‌సభలో ప్రతిపక్ష సభ్యులు, ముఖ్యంగా కాంగ్రెస్, డిఎంకె సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుంచి 'సంతృప్తికర సమాధానం రాకపోవడంతో' వారు ఆతరువాత సభలో నుంచి వాకౌట్ చేశారు. కాంగ్రెస్ సభ్యుడు మనీష్ తివారీ ప్రశ్నోత్తరాల సమయంలో ఒక అనుబంధ ప్రశ్న అడుగుతూ, జాతీయ భద్రత, ఇంధనశక్తి భద్రత కలసి సాగవలసి ఉంటుందని అన్నారు. పునరుపయోగ విద్యుత్ ప్రాజెక్టు అంతర్జాతీయ సరిహద్దు (ఐబి)కి ఒక కిలోమీటర్ సమీపం వరకు ఏర్పాటు అవుతుందని ఆయన చెప్పారు. భద్రత ప్రొటోకాల్ ప్రకారం, ఏ భారీ మౌలికవసతుల కల్పన ప్రాజెక్టు అయినా ఐబికి కనీసం పది కిలోమీటర్ల దూరంలో ఉండాలని ఆయన అన్నారు. ప్రతిపాదిత ప్రాజెక్టుకు ఏ సడలింపు అయినా మంజూరు చేశారా అని తివారీ అడిగారు. ఏ ప్రతిపాదనకైనా అనుమతులు, లైసెన్సులు కేంద్రం, రాష్ట్రం, సంబంధిత ఏజెన్సీల నుంచి ఆమోదం పొందిన తరువాతే మంజూరు అవుతుంటాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. దేశంలో పునరుపయోగ విద్యుత్ ఉత్పత్తి పట్ల ప్రభుత్వం ఆసక్తితో ఉందని నూతన, పునరుపయోగ విద్యుత్ శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి తెలియజేశారు. లైసెన్సుల జారీకి, అనుమతి మంజూరుకు ముందు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, సంబంధిత ఏజెన్సీల నుంచి ఆమోదముద్ర కోరినట్లు మంత్రి తెలిపారు. మంత్రి సమాధానంతో సంతృప్తి చెందని కాంగ్రెస్ సభ్యులు జాతీయ భద్రతపై నినాదాలు చేసి, సభ మధ్యంలోకి దూసుకుపోయారు. వారు డిఎంకె సభ్యులతో పాటు ఆతరువాత వాకౌట్ చేశారు.

## సోషల్ మీడియాలో రేవంత్‌పై దుష్ప్రచారం

### ఇద్దరు యూట్యూబర్లను అరెస్ట్‌చేసిన పోలీసులు

హైదరాబాద్,మార్చి12(ప్రజాజ్యోతి): సామాజిక మాధ్యమాల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ వీడియోలు పోస్టు చేసిన ఇద్దరు యూట్యూబర్‌లను పోలీసులు అరెస్టు చేశారు. కేసు వివరాలను సైబర్ క్రైమ్ అదనపు సీపీ విశ్వప్రసాద్ మీడియాకు వెల్లడించారు. 'నిప్పు కోడి' అనే ఎక్స్ హ్యాండిల్‌లో సీఎంను తిడుతున్న వీడియో వైరల్‌గా మారిందని కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి కైలాష్ ఫిర్యాదు చేశారు. పల్స్ టీవీకి చెందిన ఓ రిపోర్టర్ గుర్తు తెలియని వ్యక్తిని ఇంటర్వ్యూ చేశారు. అందులో మాట్లాడిన వ్యక్తి సీఎం రేవంత్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారు. పల్స్ టీవీ ఉద్దేశ పూర్వకంగానే ఈ వ్యాఖ్యలు చేయించిందని దర్యాప్తులో గుర్తించాం. పల్స్ టీవీలో వచ్చిన ఈ వీడియోను 'నిప్పుకోడి' అనే ఎక్స్ హ్యాండిల్‌లో ట్రోల్ చేశారు. కేసు దర్యాప్తు చేసి ఆ టీవీ ఛానెల్ సీఈవో, జర్నలిస్ట్ రేవతితో పాటు పల్స్ టీవీ ప్రతినిధి బండి సంధ్య అలియాస్ తన్వి యాదవ్‌ను అరెస్ట్ చేశాం. టీవీ కార్యాలయంలో సోదాలు నిర్వహించి రెండు ల్యాప్ టాప్‌లు, రెండు హార్డ్ డిస్క్‌లు, ఒక లోగో, ఒక రూటర్, 7 సీపీయూలు స్వాధీనం చేసుకున్నాం. రేవతిపై గతంలో బంజారాహిల్స్, ఎల్‌బీనగర్‌లో కేసులు ఉన్నాయి' అని అదనపు సీపీ విశ్వప్రసాద్ తెలిపారు.

## గవర్నర్ ప్రసంగంలో పస లేదు

### బీజేపీ పక్షనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి

హైదరాబాద్,మార్చి12(ప్రజాజ్యోతి): గవర్నర్ ప్రసంగం విజనరీ డాక్యుమెంట్‌గా ఉంటుందని ఆశించామని.. ప్రసంగమంతా పూర్తి డొల్ల అని అసెంబ్లీలో బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. గవర్నర్ ప్రసంగంలో వాస్తవాలు లేవని, ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత ఎందుకు కల్పించలేదని ప్రశ్నించారు. చేయని పనులు చేసినట్లుగా గవర్నర్ ప్రసంగం ఉందన్నారు. రైతు రుణమాఫీ పూర్తిగా జరిగిందనేది అవాస్తవం అన్నారు. ఏవీ ఇవ్వకున్నా.. అన్ని ఇస్తున్నట్లు గవర్నర్ ప్రసంగంలో పేర్కొన్నారన్నారు. మహాలక్ష్మి పథకం కింద నెలకు రూ.2,500 విద్యార్థినులకు స్కూటీలు ఇచ్చారా? అని నిలదీశారు. అబద్దాల పునాదుల మీద ప్రసంగం ఉందని.. నిరుద్యోగ సాధికారిత అని మోసపూరిత మాటలు గవర్నర్ ప్రసంగంలో పొందుపరిచారని విమర్శించారు. బీఏసీలో సమస్యలపై చర్చకు ఎక్కువ రోజులు చర్చించేందుకు అసెంబ్లీ నడవాలని కోరామన్నారు. కేవలం ఐదురోజుల్లో ప్రజా సమస్యలపై, బిల్లులపై చర్చ ఎలా జరుగుతుందని ప్రశ్నించారు.

## త్రిభాషా సూత్రం ముమ్మాటికీ సమ్మతమే

### ఎన్ని భాషలు నేర్చుకుంటే అంత మంచిది
### ఎంపి సుధామూర్తి స్పష్టీకరణ

న్యూఢిల్లీ,మార్చి12(ప్రజాజ్యోతి): జాతీయ విద్యా విధానం లో భాగమైన త్రిభాషా సూత్రం అమలుపై తమిళనాడు-కేంద్ర ప్రభుత్వాల మధ్య తీవ్ర వివాదం కొనసాగుతున్న తరుణంలో రాజ్యసభ ఎంపి సుధామూర్తి ఎన్ఇపికి మద్దతు పలికారు. భాషలు నేర్చుకోవడంలో



తప్పులేదన్నారు. ప్రస్తుత పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లోనూ దీనిపై ఎంపీల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. ఈ నేపథ్యంలో రాజ్యసభ ఎంపీ, ప్రముఖ వితరణశీలి సుధామూర్తి దీనిపై మాట్లాడుతూ.. త్రిభాషా సూత్రానికి మద్దతు పలికారు. ఎక్కువ భాషలు నేర్చుకోవడం పిల్లలకే మంచిదన్నారు. 'ఒక వ్యక్తి అనేక భాషలు నేర్చుకోవాలని సూచిస్తాను. నాకు 7-8 భాషలు వచ్చు. నేర్చుకోవడాన్ని నేను చాలా ఇష్టపడతా. పిల్లలు కూడా దీని వల్ల మంచి ప్రయోజనాలు పొందుతారు' అని సుధామూర్తి అభిప్రాయం వ్యక్తం చేశారు. హిందీ వివాదం వేళ ఆమె చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. త్రిభాషా సూత్రం అమలుపై ప్రతిపక్షాలు, ముఖ్యంగా డీఎంకే పార్టీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోన్న సంగతి తెలిసిందే. ఇటీవల కాంగ్రెస్ ఎంపీ కార్తీ చిదంబరం దీనిపై మాట్లాడుతూ.. 'ద్విభాషా పద్ధతిపై తమిళనాడు చాలా స్పష్టంగా ఉంది. ప్రపంచ శాస్త్ర, సాంకేతికత, వాణిజ్య విధానాలతో అనుసంధానం కోసం ఆంగ్లం నేర్చుకోవాలి. రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలను తెలుసుకోవడం కోసం తమిళం ఉండాలి. ఒకవేళ మూడో భాషను నేర్చుకోవాలంటే అది విద్యార్థుల అభీష్టానికి వదిలేయాలి. అంతేగానీ.. తప్పనిసరి అంటూ బలవంతంగా రుద్దకూడదు. కేంద్రం చర్యలను మేం తీవ్రంగా ఖండిస్తున్నాం' అని అన్నారు. అయితే, ప్రతిపక్షాల ఆరోపణలను కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తిప్పికొట్టారు. విద్యార్థులు చదువుకునే హక్కును హరించేందుకు విపక్షాలు ప్రయత్నిస్తున్నాయని మండిపడ్డారు. విద్యా విధానాల అమలు విషయంలో రాజకీయాలకు అతీతంగా వ్యవహరించాలని హితవు పలికారు.

# అభివృద్ధి, ప్రగతివైపు తెలంగాణ అడుగులు

- రైతుల అభివృద్ధికి అనేక రకాల చర్యలు
- రుణమాఫీ, రైతుభరోసా వంటి పథకాల అమలు
- రికార్డుస్థాయిలో 260లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పతి
- తెలంగాణ అభివృద్ధిలో రైతుల భాగస్వామ్యం ఉంది
- గేమ్‌ఛేంజర్‌గా మహాలక్ష్మి పథకం నిలిచింది
- యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు
- తెలంగాణ అసెంబ్లీలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగం
- అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్ హాజరు
- స్వాగతించిన పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు

హైదరాబాద్,మార్చి12(ప్రజాజ్యోతి): అభివృద్ధి, ప్రగతివైపు తెలంగాణ అడుగులు వేస్తోందని గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ప్రశంసించారు. మా ప్రభుత్వం సామాజిక న్యాయం సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు. తెలంగాణకు రైతులే ఆత్మ అని, వారి అభివృద్ధికి కృషి చేస్తున్నామని, ప్రజల కోసం నిరంతరం శ్రమించే వాళ్లే అన్నదాతలు అని జిష్ణుదేవ్ వర్మ కొనియాడారు. 260 లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పతి చేసి దేశంలోనే తెలంగాణ రికార్డు సృష్టించిందని ప్రశంసించారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు బుధవారం ఉదయం గవర్నర్ ప్రసంగంతో ప్రారంభమయ్యాయి. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ప్రసంగించారు. తెలంగాణ భౌగోళిక ప్రాంతమే కాదని, ఒక భావోద్వేగ ప్రాంతమని, స్థిరత్వం, దృఢ సంకల్పానికి గుర్తు తెలంగాణ అని అన్నారు. తెలంగాణ అభివృద్ధిలో రైతుల భాగస్వామ్యం ఉందని, రైతులకు మద్దతివ్వడం వారిని



శక్తిమంతులుగా తీర్చిదిద్దడమే తమ బాధ్యత అని, దేశంలోనే అత్యధికంగా ధాన్యం పండిస్తున్న రాష్ట్రం తెలంగాణ అని తెలియజేశారు. రైతులకు రుణమాఫీ చేశామని, ఇదే రైతుల పట్ల తమ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. 25.35 లక్షల మంది రైతులకు ప్రయోజనం కల్పించామని, ఎకరానికి రూ.12 వేల చొప్పున రైతులకు అందిస్తున్నామని, రైతు నేస్తం అమలు చేస్తున్నామని, వరికి రూ.500 చొప్పున బోనస్ ఇస్తున్నామని, రైతుల కోసం వ్యవసాయ కమిషన్ ఏర్పాటు చేశామన్నారు. గేమ్‌ఛేంజర్‌గా మహాలక్ష్మి పథకం నిలిచిందని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణి కల్పిస్తున్నామని జిష్ణుదేవ్ వర్మ వివరించారు. ఘనమైన సంస్కృతి నిలయం తెలంగాణ అని అన్నారు. అన్ని వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.



రైతుల అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు తీసుకున్నామని చెప్పారు. ప్రజల కోసం గద్దర్, అంజయ్య వంటి ఎందరో కృషి చేశారన్నారు. జననీ జయకేతనం రాష్ట్ర గీతంగా చేసుకున్నామని తెలిపారు. సామాజిక న్యాయం, అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరించుకున్నామన్నారు. తెలంగాణ ప్రజల కలల సాకారానికే ఈ బడ్జెట్ అని అన్నారు. ప్రజలే కేంద్రంగా పాలన కొనసాగుతోందని గవర్నర్ వెల్లడించారు. ల్గ÷తులకు మద్దతివ్వడం, వారిని శక్తిమంతులుగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. దేశంలోనే ధాన్యం పండిస్తున్న రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. రైతులకు రుణమాఫీ చేశామని.. ఇదే రైతుల పట్ల చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. 23.35 లక్షల మంది రైతులకు ప్రయోజనం కల్పించామని తెలిపారు. ప్రజలే కేంద్రంగా పాలన సాగుతోందని, రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

రైతులు, మహిళలు, యువతకు అన్ని విధాలా సహకారం అందిస్తామని చెప్పారు. రైతుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, ఘనమైన సంస్కృతికి నిలయం తెలంగాణ అని పేర్కొన్నారు. తెలంగాణ పురోగమించడమే కాదు.. రూపాంతరం చెందుతోందన్నారు. సమ్మిళిత, స్వయం సమృద్ధి, సాధికార తెలంగాణ విజన్‌తో పని చేస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధి, సమృద్ధికి దిక్సూచిగా ఉండేలా తెలంగాణ నమూనా ఉండాలని, తెలంగాణ భౌగోళిక పాత్రమే కాదు.. ఒక భావోద్వేగమన్నారు. తెలంగాణ స్థిరత్వం, దృఢసంకల్పానికి గుర్తు అన్నారు.రైతుల స్వేదం, కష్టం మన ప్రజలను పోషిస్తోందన్నారు. 260లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తితో దేశంలోనే తెలంగాణ రికార్డు సృష్టించిందని తెలిపారు. ఇది మన రైతుల స్థిరత్వం, అంకిత భావానికి ఓ సాక్ష్యమన్నారు. రూ.2లక్షల పంట రుణమాఫీని అమలు చేస్తున్నట్లు గవర్నర్ పేర్కొన్నారు. ఇది ప్రభుత్వం చేసిన వాగ్దానాల నిర్దిష్ట కాల అమలుకు సాక్ష్యమన్నారు. రైతు భరోసా కింద నేరుగా ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు చెప్పారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు ద్వారా యువతకు సాధికారత లభిస్తోంది. అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా అగ్రశ్రేణి శిక్షణ అందుతోంది. సివిల్ సర్వీసు పరీక్షల ఆశావహుల కోసం రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం పథకం తెచ్చాం. గతేడాది 55 వేల మందిగా పైగా యువత పభుత్వోద్యోగాలు పొందారు. ఆరోగ్యశ్రీ పథకం కవరేజీ రూ.10 లక్షల వరకు పెంచాం. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు బిల్లు ప్రతిపాదించాం. ఎస్సీ ఉపవర్గీకరణ కోసం బిల్లును ప్రవేశపెట్టనున్నామని గవర్నర్ అన్నారు. గవర్నర్ ప్రసంగం అనంతరం శాసనసభ గురువారానికి వాయిదా పడింది. సమావేశాలకు ప్రతిపక్ష నేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు హాజరయ్యారు. గవర్నర్ ప్రసంగిస్తున్న సమయంలో విపక్ష సభ్యులు నిరసనలు వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ తెలంగాణ అసెంబ్లీకి హాజరయ్యారు. దాదాపు 50 నిమిషాలు ముందుగానే అసెంబ్లీకి వచ్చారు. ఈ సందర్భంగా కేసీఆర్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు స్వాగతం పలికారు. అయితే గత పదిహేను నెలలుగా ప్రధాన ప్రతిపక్షనేతగా కేసీఆర్ అసెంబ్లీకి రావడంలేదన్న విమర్శల నేపథ్యంలో.. ఈసారి అసెంబ్లీకి హాజరుకావాలని నిర్ణయించుకున్నారు. . ఇందులో భాగంగా 50 నిమిషాలు ముందుగానే కేసీఆర్ అసెంబ్లీకి వచ్చారు. అసెంబ్లీకి వచ్చిన కేసీఆర్.. ముందుగా అసెంబ్లీ ఇన్నర్ లాబీలోని బీఆర్ఎస్ఎల్పీలో పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో అధినేత సమావేశమయ్యారు. అయితే కేసీఆర్ అసెంబ్లీకి వచ్చినా పలువు పార్టీ ఎమ్మెల్సీలు, ఎమ్మెల్సీలు సమయానికి సభకు రాలేదు. మంగళవారం జరిగిన ఎల్పీ సమావేశంలో బీఆర్ఎస్ సభ్యులంతా ముందుగానే అసెంబ్లీకి రావాలని కేసీఆర్ ఆదేశించిన విషయం తెలిసిందే. అయినప్పటికీ ఆ పార్టీలోని పలువురు సభ్యులు మాత్రం తీరుమార్చుకోని పరిస్థితి.మరోవైపు బీఆర్ఎస్ఎల్పీ కార్యాలయంలో ప్రతిపక్షనేత కేసీఆర్‌ను అశ్వారావుపేట కాంగ్రెస్ ఎమ్మెల్యే ఆదినారాయణ కలిశారు. మర్యాదపూర్వకంగానే కేసీఆర్‌ను కలిశానని కాంగ్రెస్ ఎమ్మెల్యే చెప్పుకొచ్చారు. గతంలో ఆదినారాయణ బీఆర్ఎస్‌లో పనిచేశారని ఈ సందర్భంగా కేటీఆర్ అన్నారు. అయితే అసెంబ్లీ లాబీలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో మాజీ మంత్రి కేటీఆర్ (ఈనీసపాస ఓతినితిబబిాస ఐ÷ుఖీ) ముచ్చటించారు. ముఖ్యమంత్రి పేరు ఏంటంటూ కాంగ్రెస్ ఎమ్మెల్యే ఆదినారాయణను అడిగారు కేటీఆర్. రేవంత్ రెడ్డి అంటూ ఎమ్మెల్యే సమాధానం ఇచ్చారు. అయితే బీఆర్ఎస్ ప్రోడక్ట్ కాబట్టి సరైన సమాధానం చెప్పారంటూ కేటీఆర్ టీజ్ చేశారు. అయితే 2014 ఎన్నికల్లో అశ్వారావుపేట నుంచి బీఆర్ఎస్ తరవున ఆదినారాయణ పోటీ చేసిన విషయం తెలిసిందే.

# మార్చి 27వరకు అసెంబ్లీ సమావేశాలు

- 17,18 తేదీల్లో బీసీ రిజర్వేషన్లపై చర్చ
- 19న బడ్జెట్.. 21, 22తేదీల్లో చర్చ
- బీఏసీ సమావేశంలో నిర్ణయం
- 20రోజులపాటు అసెంబ్లీ జరపాలి
- బిఎసి సమావేశంలో డిమాండ్ చేశాం
- మాజీ మంత్రి హరీష్‌రావు వెల్లడి

హైదరాబాద్,మార్చి12(ప్రజాజ్యోతి): తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు మార్చి 27 వరకు జరుగుతాయి. 14న హోలీ, 16న ఆదివారం, 20, 23న సెలవులు ఉన్నాయి. ఈ నాలుగు రోజులు మినహాయించి 12 రోజులు సమావేశాలు జరగబోతున్నాయి. చాలా రోజుల తర్వాత మాజీ సీఎం కేసీఆర్ అసెంబ్లీకి వచ్చారు. బడ్జెట్ సమావేశాల్లో పాల్గొంటారని కెటిఆర్ ఇప్పటికే ప్రకటించారు. అటు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బీసీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లును 15వ తేదీన ప్రవేశపెట్టబోతోంది. 17, 18వ తేదీల్లో బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణపై ప్రత్యేకంగా చర్చలు జరుపుతారు. కీలకమైన బడ్జెట్ ను 19వ తేదీన ఆర్థిక శాఖ మంత్రి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రవేశ పెడుతారు. 20వ తేదీన సెలవు కాబట్టి 21, 22వ తేదీల్లో బడ్జెట్ మీద చర్చిస్తారు. 24 , 25, 26వ తేదీల్లో పద్దులపై చర్చలు జరుపుతారు. చివరగా 27వ తేదీన ద్రవ్య వినిమయ బిల్లును ప్రవేశ పెడుతారు. ఈ సమావేశాలు అత్యంత కీలకం కానున్నాయి. ఎందుకంటే బీసీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం బీసీలంతా ఎదురు చూస్తున్నారు. ఈ బిల్లులో బీసీ రిజర్వేషన్ల కోటాపై స్పష్టత వస్తే కీలక పరిణామాలు చోటుచేసుకుంటాయి. అంతే కాకుండా కేసీఆర్ ఓడిపోయిన తర్వాత మొదటిసారి అసెంబ్లీలో ప్రసంగించబోతున్నారు. ప్రతిపక్షాలకు ధీటుగా సమాధానాలు చెప్పాలని రేవంత్ ప్రభుత్వం కసరత్తులు స్టార్ట్ చేసింది. కాబట్టి గతంలో జరిగిన సమావేశాల కంటే ఈ సమావేశాలు మరింత వేడెక్కడం ఖాయం. స్పీకర్ గడ్డం ప్రసాదకుమార్ అధ్యక్షతన జరిగిన బిఎసి సమావేశంలో అసెంబ్లీ పనిదినాలపై చర్చించారు. అసెంబ్లీలో స్పీకర్ ఛాంబర్‌లో స్పీకర్ గడ్డం ప్రసాద్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈనెల 27 వరకు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని బీఏసీలో



నిర్ణయించారు. గురువారం గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానాన్ని ప్రవేశపెట్టి.. దానిపై చర్చించి ఆమోదం తెలుపనున్నారు. అలాగే 14న హోలీ పండుగ నేపథ్యంలో సెలవు ప్రకటించారు. 16న ఆదివారం. 17న ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధతపై చర్చించనున్నారు. 18న బీసీ కులగణన, రిజర్వేషన్లపై చర్చ జరుగనుంది. 21నబడ్జెట్‌పై చర్చించనున్నారు. అలాగే మూడు రోజుల పాటు పద్దులపై చర్చ జరుగనుంది. 27న ద్రవ్యవినిమయ బిల్లుకు ఆమోదం తెలుపుతారు. దాదాపు 11 రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు జరుగనున్నాయి. కనీసం 20 రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని స్పీకర్ దృష్టికి బీఆర్ఎస్ నేతలు తీసుకెళ్లారు. అయితే ఈనెల 27 వరకు సభను నిర్వహించాలని బీఏసీలో నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, శాసనసభా వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు, మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. అలాగే బీఆర్ఎస్ నుంచి హరీష్ రావు, ప్రశాంత్ రెడ్డి, బిజెపి నుండి మహేశ్వర్ రెడ్డి, సీపీఐ నేత కూనంనేని సాంబశివరావు, ఎంఐఎం నుంచి అక్బరుద్దీన్ ఓవైసీ హాజరయ్యారు. కనీసం 20 రోజులు అసెంబ్లీ నడపాలని బీఏసీలో డిమాండ్ చేశామని బిఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు తెలిపారు. బీఏసీ సమావేశం తర్వాత మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాజీ మంత్రి మాట్లాడుతూ.. ప్రశ్నా పత్రాలు లీక్ అయినట్లు.. అసెంబ్లీ బిజినెస్ ముందే లీక్ అవటంపై అభ్యంతరం తెలిపామన్నారు. ప్రతిపక్షాలకు మైక్ ఇవ్వొద్దని సీఎం స్వయంగా స్పీకర్‌ను బుల్డోజ్ చేస్తున్న విషయాన్ని బీఏసీలో లేవనెత్తామని తెలిపారు. సంఖ్యా బలాన్ని బట్టి బీఆర్ఎస్‌కు సభలో సమయం ఇవ్వాలని కోరామన్నారు. తమ విజ్ఞప్తికి అంగీకారం తెలిపారన్నారు. రైతాంగ సమస్యలు, తాగు సాగు నీటి సమస్యలపై చర్చించాలని కోరామని.. వివిధ ప్రాజక్టులు కూలిపోవటంపై అసెంబ్లీలో చర్చించాలని డిమాండ్ చేశామన్నారు. మంత్రులు సభకు ప్రిపేర్ అయ్యి రావాలని కోరామన్నారు. అసెంబ్లీ నియోజకవర్గాల అభివృద్ధికి స్పీకర్ చొరవ తీసుకుని నిధులు ఇప్పించాలని కోరినట్లు చెప్పారు. నదీ జలాల వినియోగంలో విఫలం రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని బీఏసీలో చెప్పామన్నారు. ఏపీ నీళ్ళు తరలించుకుపోతుంటే రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూసిందని విమర్శించారు. బిల్లులు చెల్లింపుకు 20 శాతం కమిషన్ విషయాన్ని అసెంబ్లీలో చర్చించాలని కోరినట్లు తెలిపారు. ఆరు గ్యారంటీలు అమలు చేయకపోవటం చర్చించాలని, బార్స్, వైన్స్, బెల్ట్ షాపులు పెంచటంపై చర్చించాలని కోరినట్లు చెప్పారు. ఎల్ఆర్ఎస్ ఉచిత హామీపై చర్చ జరపాలని డిమాండ్ చేశామన్నారురు. కాళేశ్వరం ప్రాజెక్టును కూలిన పిల్లర్‌ను కావాలనే నిర్లక్ష్యం చేస్తున్నారని బీఏసీలో చెప్పామన్నారు. నిరుద్యోగభృతి, జాబ్ క్యాలెండర్ పై అసెంబ్లీలో చర్చించాలని బీఏసీలో కోరినట్లు హరీష్ రావు వెల్లడించారు.

# అసెంబ్లీ సమావేశాలకు విధిగా హాజరుకావాలి

- ప్రతి విషయంలోనూ అవగాహనతో ఉండాలి
- విపక్షాల విమర్శలను ధీటుగా ఎదుర్కోవాలి
- సీఎల్పీ భేటీలో సీఎం రేవంత్ స్పష్టమైన ఆదేశాలు

హైదరాబాద్,మార్చి12(ప్రజాజ్యోతి): అసెంబ్లీ సమావేశాలకు అందరు ఎమ్మెల్యేలు తప్పనిసరిగా హాజరు కావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ప్రతిపక్షాలు గందరగోళం చేసే ప్రయత్నం చేస్తాయని, సంయమనంతో వ్యవహరించాలని సీఎం సూచించారు. అసెంబ్లీ ప్రాంగణంలో జరిగిన సీఎల్పీ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని పలు సూచనలు చేశారు. సభలో వ్యవహరించాల్సిన విధానంపై ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు దిశానిర్దేశం చేశారు. ప్రజా ప్రభుత్వంలో ఇవి రెండో పూర్తిస్థాయి బడ్జెట్ సమావేశాలని, అత్యంత కీలకమైనవిగా సీఎం స్పష్టం చేశారు. ఈ 15నెలల్లో ప్రజా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలపై పూర్తిగా చర్చించుకునేందుకు ఈ సమావేశాల్లో అవకాశం ఉందన్నారు. సభ్యులందరూ కచ్చితంగా రావాల్సిందేనని, ప్రతిపక్షాల విమర్శలను ధీటుగా ఎదుర్కోవాలన్నారు. సమావేశాల్లో సభ్యులంతా సమన్వయంతో ముందుకెళ్లాలన్నారు. అంశాల వారీగా ప్రిపేర్ అయి సభకు రావాలని తెలిపారు. సభ్యుల హాజరుపై ప్రభుత్వ విప్‌లు పర్యవేక్షించాలని సూచించారు. కొందరు ఎమ్మెల్యేలు అసెంబ్లీని నిర్లక్ష్యం చేస్తున్నారని ఈ సందర్భంగా సీఎం అసహనం వ్యక్తం చేశారు. హాజరైతేనే సభలో ఏం జరుగుతుందో తెలుస్తుందన్నారు. సీఎల్పీ భేటీలో మాట్లాడుతుండగా బయటకు వెళ్లిన నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జైవీర్‌పై సీఎం అసహనం వ్యక్తం చేశారు. కొందరు కాంగ్రెస్ ఎమ్మెల్యేల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. 'చాలామంది సీరియస్ గా పనిచేయట్లేదు. ఒకసారి గెలవడం గొప్పకాదు. మరోసారి అసెంబ్లీకి రావడమే గొప్ప. చాలా మంది బీఆర్ ఎస్ పట్ల సైలెంట్ గా ఉంటున్నారు. అలా చేస్తే మీ మీద అభ్యర్థిని



పెట్టరు అనుకుంటున్నారా.. అలా అస్సలు ఊహించుకోకండి. వాళ్ల గురించి నాకు బాగా తెలుసు. రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత అన్నింటికీ ధైర్యంగా ముందుకెళ్లాలి' అంటూ చెప్పుకొచ్చారు సీఎం రేవంత్. మీటింగ్ మధ్యలో నాగార్జున సాగర్ ఎమ్మెల్యే జయవీర్ బయటకు వెళ్లడంపై సీఎం రేవంత్ సీరియస్ అయ్యారు. 'ఓ వైపు నేను ఇంత సీరియస్ గా మాట్లాడుతుంటే అతనేంటి అలా వెళ్తున్నారు. ఇంత నాన్ సీరియస్ గా ఉంటే ఎలా.. మనం మరోసారి గెలవాలంటే చాలా సీరియస్ గా పనిచేయాల్సిందే. రాజకీయాలు అంటే పిల్లలాటలు కాదు. అందరం కలిసి పనిచేస్తేనే మరోసారి మన ప్రభుత్వం వస్తుంది. కొందరి వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు రావొద్దు. ఇక నుంచి అందరూ సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండాలి. వచ్చే నెల 6వ తేదీ నుంచి అన్ని జిల్లాల ఎంపీలు, ఎమ్మెల్యేలతో కలిసి లంచ్ మీటింగ్ పెట్టుకుందాం. అందరి పనితీరుపై చర్చిద్దాం' అంటూ సీరియస్ గా క్లాస్ తీసుకున్నారు.



# ఒకప్పుడు రూ. 2500 కోసం డ్యాన్స్ చేసిన బ్యూటీ

కోలీవుడ్ ఇండస్ట్రీ తండ్రి స్టార్ హీరో. ఇప్పటివరకు అనేక చిత్రాల్లో నటించి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. తండ్రి బాటలోనే సినీప్రయాణం స్టార్ట్ చేసింది కూతురు. కథానాయికగా సినీరంగంలోకి అడుగుపెట్టింది. మొదటి సినిమాతోనే నటిగా ప్రశంసలు అందుకుంది. కానీ ఆ తర్వాత ఊహించని విధంగా పవల్ ఫుల్ విలన్‌గా మారి సత్తా చాటుతుంది. ప్రస్తుతం కోట్లాకు యజమానిగా మారిన ఆమె.. ఒకప్పుడు రూ.2500 కోసం రోడ్డుపై డ్యాన్స్ చేసింది. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా.. తమిళ్ స్టార్ బ్యూటీ వరలక్ష్మీ శరత్ కుమార్. స్టార్ హీరో శరత్ కుమార్ కూతురే ఆమె. తండ్రి సపోర్ట్ లేకుండానే సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టి సెపరేట్ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకుంది. నయనతార భర్త విఘ్నేశ్ దర్శకత్వం వహించిన పోడా పోడి సినిమాతో కథానాయికగా ఎంట్రీ ఇచ్చింది వరలక్ష్మి శరత్ కుమార్. ఆ తర్వాత తమిళంలో పలు చిత్రాల్లో నటించి మెప్పించింది. అయితే నటిగా ప్రశంసలు అందుకున్నప్పటికీ ఆఫర్స్ మాత్రం రాలేదు. దీంతో కొన్నాళ్లు సైలెంట్ అయిన ఆమె.. తర్వాత విలన్ పాత్రతో రీఎంట్రీ ఇచ్చింది. ముఖ్యంగా తెలుగులో విలన్ పాత్రలతోనే ఫేమస్ అయ్యింది. తెలుగు,తమిళం, మలయాళం, కన్నడ భాషలలో నటిస్తూ ఫుల్ బిజీగా ఉంటుంది. డేరింగ్ నటిగా పేరు సంపాదించుకుంది. ఇటీవలే తన స్నేహితుడు నికోలాయ్ సచ్ దేవ్ ను ప్రేమించి పెద్దల సమక్షంలో పెళ్లి చేసుకుంది. ఇదిలా ఉంటే.. ఇటీవల ఓ డ్యాన్స్ షోలో తన భర్తతో కలిసి పాల్గొంది వరలక్ష్మి. ఆ షోలో ముగ్గురు పిల్లల తల్లి డ్యాన్స్ చేయడం చూసి ఆశ్చర్యపోయింది. ఈ క్రమంలోనే ఆమె మాట్లుడుతూ.. తాను ఇప్పటివరకు ఎవరికీ చెప్పని రహస్యాన్ని చెబుతానని తెలిపింది. గతంలో తాను రోడ్డుపైనే డ్యాన్స్ చేసిన సందర్భాలు ఉన్నాయని తెలిపింది. రూ.2500 కోసం ఫస్ట్ టైం ఓ షో కోసం రోడ్డు మీద డ్యాన్స్ చేశానని తెలిపింది. రోడ్స్ మీద డ్యాన్స్ చేయడం ఎవరూ తప్పుగా భావించవద్దని తెలిపింది.

# సినిమాలో అవకాశాలు తగ్గాయి

## యాడ్స్‌తోనే సంపాదిస్తున్నా

ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆ బ్యూటీ మాట్లాడుతూ.. తనకు ఎవరూ అవకాశాలు ఇవ్వడం లేదని.. కానీ తాను మాత్రం సోషల్ మీడియా పేజీల ద్వారా ఆదాయం సంపాదిస్తున్నానని తెలిపింది హీరోయిన్ ప్రియా ప్రకాష్ వారియర్. ఒకే ఒక్క సినిమాతో మలయాళీ ప్రేక్షకుల హృదయాలను దోచుకున్న నటి ప్రియా ప్రకాష్ వారియర్. ఒమర్ లులు దర్శకత్వం వహించిన ఒరు అదార్ లవ్ చిత్రంలోని ఒక పాటలో కన్నుగీటుతూ కనిపించి ఒక్కసారిగా ఫేమస్ అయ్యింది. ఆ తర్వాత నెట్టింట తెగ ట్రెండ్ అయ్యింది. అలాగే మలయాళంలో వరుస ఆఫర్స్ అందుకుంది. ఒక్క రోజులోనే లక్షలాది మంది ఆ నటిని ఇన్‌స్టాగ్రామ్‌లో ఫాలో అయ్యారు. ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ప్రకటనలు, ప్రమోషన్ ద్వారా దృష్టిని ఆకర్షించింది. దీనివల్ల స్టార్‌కు మంచి ఆదాయం వచ్చింది. ఈ విషయాన్ని ఆ స్టార్ స్వయంగా బహిరంగంగా చెప్పడంతో ఇప్పుడు అది సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. సినిమా లేకపోయినా బ్రాండ్ల నుండి ప్రకటనలు వస్తున్నందుకు ఉపశమనం కలిగిస్తోందని తెలిపింది. కానీ తన లక్ష్యం మాత్రం సినిమాల్లో నటించడమే అని తెలిపింది.



నటనపై ఆసక్తితో సినీరంగంలోకి అడుగుపెట్టింది. షార్ట్ ఫిల్మ్ ద్వారా ఫేమస్ అయ్యింది.తర్వాత సినీరంగంలోకి నటిగా ఎంట్రీ ఇచ్చింది. కథానాయికగా ఆమె నటించిన ఫస్ట్ మూవీ సంచలన విజయం సాధించింది. ముఖ్యంగా అందులో ఆమె కనిపించిన సీన్స్ సోషల్ మీడియాలో ఓ రేంజ్ లో దూసుకుపోయాయి. కట్ చేస్తే.. స్టార్ హీరోయిన్‌గా క్రేజ్ సొంతం చేసుకుంది. కానీ అం దం, అభినయం కట్టిపడేసిన ఈ బ్యూటీకి అదృష్టం మాత్రం కలిసిరావడం లేదు. ఆమె నటించిన చిత్రాలు డిజాస్టర్స్ కావడంతో నెమ్మదిగా అవకాశాలు తగ్గిపోయాయి. కానీ సోషల్ మీడియాలో గ్లామర్ ఫోజులతో మెంటలెక్కిస్తోంది.

# రష్మికకు మద్ధతుగా నిలిచిన కొడవ

కొడవ హక్కుల పరిరక్షణ సంస్థ కొడవ నేషనల్ కౌన్సిల్ నటి రష్మిక మందన్న భద్రతపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. కొనసాగుతున్న రాజకీయ వివాదాల మధ్య ఆమెకు భద్రత కల్పించాలని కేంద్ర, కర్ణాటక హెూం మంత్రులను కోరింది. నటి రష్మిక మందన్న కర్ణాటకలోని కొడవ కమ్యూనిటీకి చెందినవారు. ఆమె బేస్ కొడగు ప్రాంతం. ఆమె కొడవ వారసత్వం కారణంగా నటిని అన్యాయంగా లక్ష్యంగా చేసుకున్నారని ఆరోపించింది. కాంగ్రెస్ ఎమ్మెల్యే రవి గనిగ నటిపై తీవ్ర విమర్శలు చేసిన నేపథ్యంలో ఈ అభ్యర్థన చేసింది. రష్మిక కృషి, ప్రతిభతో గొప్ప పేరు తెచ్చుకుంది. కొందరు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని.. ఆమెను అనవసరమైన రాజకీయ చర్చల్లోకి లాగుతున్నారని అధ్యక్షుడు నందినేర్వండ నాచప్ప ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆమెను మానసికంగా వేధిస్తున్నారని ఆరోపించారు. ఆమె ఎదుగుదలకు.. రాజకీయాలతో సంబంధం లేదని.. ఆమెను రాజకీయ నా యకులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. కొందరు వ్యక్తులు, కళాత్మక స్వేచ్ఛ గురించి తెలియక, ఆమెను టార్గెట్ చేస్తున్నారని మండిపడ్డారు. కర్ణాటకలోని మాండ్య నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యే రవికుమార్ గనిగ.. రష్మిక కన్నడ చిత్ర పరిశ్రమను నిర్లక్ష్యం చేసి బెంగళూరు అంతర్జాతీయ చలనచిత్రోత్సవానికి హాజరు కావడానికి నిరాకరించారని ఆరోపిస్తున్నారు. ఆమె 2010లో కన్నడ చిత్రం కిరిక్ పార్టీలో ఇండస్ట్రీలోకి అరంగేట్రం చేసిందని.. కానీ ఇప్పుడు ఎన్ని ఆహ్వానాలు ఇస్తున్నా ఆమె కర్ణాటకను సందర్శించడానికి నిరాకరిస్తుందని చెబుతున్నారు. రష్మికను ఒక కార్యక్రమానికి ఆహ్వానిస్తే కర్నాటక ఎక్కడ ఉందని అడిగిందని, ఆమెకు సరైన గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. రష్మికపై ఎమ్మెల్యే రవి విమర్శల నేపథ్యంతో వెంటనే భద్రత కల్పించాలని కోరారు నాచప్ప. రష్మిక ఇప్పటివరకు ఈ వివాదంపై ఎలాంటి స్పందన ఇవ్వలేదు. అయితే, సోషల్ మీడియాలో మాత్రం ఆమెకు మద్దతుగా అభిమానులు పెద్ద ఎత్తున కామెంట్లు చేస్తున్నారు.



# ఐపీఎల్ ముగిసిన తరువాత టీమ్ ఇండియా బిజీ

**దాదాపు నెలన్నర రోజులు ఇంగ్లండ్‌లో బిజీ**

**ఇంగ్లండ్ లో టీమ్ ఇండియా పర్యటన ఖరారు**

**జూన్ 20 నుంచి 5 టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్ మొదలు**



ఐపీఎల్ 2025 మే 25న ముగిసిన తరువాత జూన్ నెల మూడో వారం నుంచి టీమ్ ఇండియా బిజీ కానుంది. టీమ్ ఇండియా ఇంగ్లండ్ పర్యటన ఖరారైంది. ఇండియా - ఇంగ్లండ్ జట్ల మధ్య 5 టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్ జూన్ 20 నుంచి ఆగస్టు 4 వరకు జరుగుతుంది. అంటే దాదాపు నెలన్నర రోజులు ఇంగ్లండ్‌లో బిజీగా గడపనుంది. మొదటి టెస్ట్ మ్యాచ్ జూన్ 20 నుంచి 24 వరకు హెడింగ్లీలో జరగనుంది. రెండవ టెస్ట్ మ్యాచ్ జూలై 2 నుంచి 6 వరు బర్మింగ్ హామ్‌లోని ఎడ్జ్ బాస్టన్‌లో, మూడవ టెస్ట్ జూలై 10 నుంచి 14 వరకు లండన్ లార్డ్స్ మైదానంలో జరగనున్నాయి. ఇక నాలుగవ టెస్ట్ జూలై 23 నుంచి 27 వరకు మాంచెస్టర్‌లో, చివరి టెస్ట్ మ్యాచ్ జూలై 31 నుంచి ఆగస్టు 4 వరకు లండన్ కెన్నింగ్టన్ ఓవల్‌లో జరగనుంది. ఇక ఆ తరువాత అంటే ఆగస్టు నుంచి డిసెంబర్ వరకు పూర్తిగా విశ్రాంతిలో ఉంటుంది. ఎలాంటి, ఏ విధమైన సిరీస్ ఉండదు. కాగా ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో లీగ్ దశ నుంచి నాకౌట్ వరకూ ఒక్క ఓటమి లేకుండా గెలుస్తూ చివరికి ట్రోఫీ సాధించింది టీమ్ ఇండియా. ప్రపంచవ్యాప్తంగా రోహిత్ సేనపై ప్రశంసలు కురుస్తున్నాయి. అటు బ్యాటర్లు, ఇటు బౌలర్లు ఫుల్ ఫామ్‌లో ఉండటంతో భారత జట్టుపై అంచనాలు భారీగా పెరిగిపోయాయి. దుబాయ్ పాకిస్తాన్ వేదికలపై 19 రోజుల పాటు జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ముగిసింది. ఇండియా విజేతగా నిలిచింది. విజేతగా స్వదేశానికి తిరిగొచ్చిన ఆటగాళ్లకు వివిధ విమానాశ్రయాల్లో భారీగా స్వాగతం లభించింది. ఇప్పుడు టీమ్ ఇండియా నెక్స్ట్ టార్గెట్ ఏంటి, ఏ సిరీస్ ఆడనుంది, ఎప్పుడు ఉంటుందని అభిమానులు చర్చించుకుంటున్నారు. వాస్తవానికి వచ్చే 4 నెలల పాటు టీమ్ ఇండియా జట్టుగా ఎలాంటి సిరీస్ ఆడటం లేదు. పూర్తిగా విశ్రాంతి మోడ్‌లో ఉంటుంది. కానీ ఎవరికి వారు వ్యక్తిగతంగా మాత్రం మరో రెండు నెలలు పూర్తిగా బిజీ కానున్నారు. మరి కొద్ది రోజుల్లో ఐపీఎల్ 2025 సీజన్ 18 ప్రారంభం కానుంది. మార్చ్ 22 నుంచి మే 5 వరకు జరగనున్న ఐపీఎల్ 2025లో టీమ్ ఇండియాలోని దాదాపు అందరు ఆటగాళు పది ఫ్రాంచైజీల్లో ఉన్నవాళ్లే. అంటే టీమ్ ఇండియా ఆటగాళ్లకు మార్చ్ 22 వరకే విశ్రాంతి తీసుకోడానికి అవకాశం ఉంది. ఆ తరువాత రెండు నెలలు హెక్టిక్ షెడ్యూల్. మే 25న కోల్‌కతాలో జరిగే ఫైనల్‌తో ఐపీఎల్ ముగియనుంది. ఐపీఎల్ మొదటి మ్యాచ్ గత సీజన్ విజేత కేకేఆర్ వర్సెస్ ఆర్సీబీ మధ్య మార్చ్ 22వ తేదీన బెంగళూరులో జరగనుంది.




# టీమ్ ఇండియాపై సర్వత్రా ప్రశంసలు

## 25 ఏళ్ల నాటి పగకు ప్రతీకారం తీర్చుకున్న భారత్

## సీనియర్ల రాణింపుతో విమర్శకుల నోళ్లకు మూతలు

**దుబాయ్ వేదికగా జరిగిన ఇండియా వర్సెస్ న్యూజిలాండ్ ఫైనల్ పోరులో కివీస్ జట్టును మట్టి కరిపించి ఛాంపియన్స్ ట్రోఫీను మూడోసారి ముద్దాడింది టీమ్ ఇండియా. లీగ్ దశ నుంచి నాకౌట్ వరకు ఒక్క మ్యాచ్ ఓడిపోకుండా కప్ గెల్చుకుంది.**

25 ఏళ్ల నాటి పగకు ప్రతీకారం తీర్చుకున్న టీమ్ ఇండియాను నిశితంగా గమనిస్తే ఓ అరుదైన ఫీట్ సాధించిందని చెప్పాలి. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 చేజిక్కించుకున్న టీమ్ ఇండియాలో చాలా ప్రత్యేకతలు ఉన్నాయి. వయసు మళ్లింది..ఇక రిటైర్మెంట్ అవసరమనే ట్రోలింగ్‌కు చెక్ చెప్పడమే కాకుండా ఆ సీనియర్లే మ్యాచ్‌ను గెలిపించారు. టోర్నీ మొత్తం బౌలర్లతో ఆధిపత్యంగా సాగింది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, కేఎల్ రాహుల్ ఫామ్‌లో రావడమే కాకుండా ముగ్గురూ మూడు నాలుగు సందర్భాల్లో జట్టును ఆదుకున్నారు. ఎంతైనా సీనియార్టీ పనిచేస్తుందని రుజువు చేశారు. అందరి నోళ్లకు మూతలు వేశారు. ఇదంతా ఓ ఎత్తైతే టోర్నీలో ఏ ఇతర జట్టుకు లేని ప్రత్యేకత టీమ్ ఇండియాలో ఉంది. అదే ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఛాంపియన్స్ ట్రోఫీ 2025 కైవసం చేసుకున్న టీమ్ ఇండియాలో కొన్ని ప్రత్యేకతలున్నాయి. టీమ్ ఇండియా ప్లేయింగ్ 11లో 10 మంది ఆటగాళ్ల వయస్సు 30 ఏళ్లు దాటి ఉంది. ఐసీసీ టోర్నమెంట్ గెలిచిన ఓల్డ్ టీమ్‌గా భారత జట్టు నిలిచిందని చెప్పవచ్చు. ఎందుకంటే మరే ఇతర జట్టులోనూ ఇంతమంది 30 ఏళ్ల వయస్సు దాటినవాళ్లు లేరు. టీమ్ ఇండియా తరపున ఆడిన ప్లేయింగ్ 11లో పది మంది వయస్సు మూడు పదులు దాటి ఉ ఒడటం విశేషం. ఒక్క శుభమన్ గిల్ ఒక్కడే 27 ఏళ్ల వయస్సు కలిగినవాడు. మరో 23 ఏళ్ల హర్షిత్ రాణా ఉన్నాడు కానీ మొదటి మ్యాచ్ తరువాత అతను 33 ఏళ్ల వరుణ్ చక్రవర్తితో రీప్లేస్ అయ్యాడు. ఇక ఈ టోర్నీకు ఎంపికై ఒక్క మ్యాచ్ ఆడని 30 ఏళ్ల వయస్సులోబడి ఉన్నవారిలో రిషభ్ పంత్ , అర్షదీప్ సింగ్, వాషింగ్టన్ సుందర్ ఉన్నారు. వీరిలో రిషభ్ పంత్ వయస్సు 27 , అర్షదీప్ సింగ్ 26 ఏళ్లు కాగా, వాషింగ్టన్ సుందర్ వయస్సు 25 ఏళ్లు. కానీ ఈ ముగ్గురు ఈ టోర్నీలో ఒక్క మ్యాచ్ ఆడలేదు. ప్లేయింగ్ 11లో ఏకంగా 10 మంది 30 ఏళ్ల వయస్సు దాటినవాళ్లు కావడం గమనార్హం. 30 ఏళ్లు దాటిన ఇంతమంది కలిగిన జట్టు ఐసీసీ టోర్నీ గెలవడం కూడా ఇదే తొలిసారి కావచ్చు. వయస్సు చెప్పుకోడానికే కానీ ఆటకు కాదని నిరూపించారు. అందుకే ఛాంపియన్స్ ట్రోఫీ 2025 గెల్చుకుని ఛాంపియన్స్ అయ్యారు. మూడు పదుల వయస్సు దాటినా వాడి తగ్గలేదని నిరూపించారు.



# ఆడవారిని నిందించడం ఫ్యాషన్ అయింది

## ధనశ్రీ వర్మ ఆసక్తికర పోస్ట్

టీమ్ ఇండియా క్రికెటర్ యుజ్వేంద్ర చాహల్, ధనశ్రీ వర్మ విడిపోతున్నారంటూ కొంతకాలంగా ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. దీంతో తరచూ వీరు వార్తల్లో నిలుస్తున్నారు. ఇటీవల వీరికి విడాకులు మంజూరైనట్టు వార్తలు వచ్చాయి. కానీ అవి నిజం కాదని.. విడాకుల వ్యవహారం ఇంకా కోర్టు పరిధిలోనే ఉందని ధనశ్రీ వర్మ లాయర్ వివరణ ఇవ్వడంతో ఆ వార్తలకు బ్రేక్ పడింది. ఇక ఆదివారం జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్‌ను చాహల్ ఓ అమ్మాయితో కలిసి వీక్షించడం ప్రస్తుతం చర్చనీయాంశమవుతోంది. ఒకవైపు దేశమంతా టీమిండియా ఛాంపియన్స్ ట్రోఫీ గెలిచిన సంబరాల్లో ఉంటే.. మరోవైపు క్రికెటర్ యుజ్వేంద్ర చాహల్ గురించి కూడా అంతే చర్చ నడుస్తోంది. దీనికి కారణం చాహల్ సోషల్ మీడియా స్టార్, రేడియో జాకీ మహవష్‌తో జంటగా కనిపించాడు. దీంతో చాహల్-వర్మ విడిపోవడానికి ఈ అమ్మాయే కారణం అని రూమర్లు మొదలయ్యాయి. స్టేడియంలో ఇద్దరూ ఉన్న ఫొటోలు, వీడియోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. ఈ క్రమంలో ధనశ్రీ వర్మ ఆసక్తికర పోస్ట్ పెట్టారు. మహిళలను నిందించడం ఎప్పుడూ ఫ్యాషనే అంటూ రాసుకొచ్చారు. ఈ పోస్టుకు నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు. విడాకుల వార్తల విషయంలో తనపై వస్తున్న ట్రోల్స్‌కు ఆమె ఇలా స్పందించారంటూ కామెంట్స్ చేస్తున్నారు. దీంతో ప్రస్తుతం ధనశ్రీ చేసిన పోస్ట్ వైరల్‌గా మారింది. చాహల్, ధనశ్రీ 2020లో వివాహం చేసుకున్నారు. కొరియోగ్రాఫర్‌గా, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్‌గా తనకంటూ గుర్తింపు తెచ్చుకున్నారు ధనశ్రీ.. పెళ్లి తర్వాత వీళ్లిద్దరూ ఇన్‌స్టాలో రీల్స్ చేస్తూ ఫ్యాన్స్‌ను అలరించేవారు. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే ఈ జంట.. గతంలో పెట్టిన పోస్టులు అభిమానులను గందరగోళానికి గురిచేశాయి. సోషల్ మీడియాలో వీరిద్దరూ ఒకరిని ఒకరు అన్‌ఫాలో చేసుకోవడం. ధనశ్రీ తన పేరు నుంచి చాహల్ పేరును తీసేయడంతో వీరు విడాకులు తీసుకోబోతున్నారంటూ రూమర్స్ వ్యాపించాయి. అంతేకాదు ధనశ్రీ, చాహల్ జంట ఇటీవల కోర్టుకు హాజరైనట్టు కథనాలు వచ్చాయి. వీరిద్దరికి 45 నిమిషాలు పాటు కౌన్సిలింగ్ ఇచ్చిన జడ్జి విడిపోవడానికి గల కారణాలు తెలుసుకున్నారని.. పరస్పర అంగీకారంతో జడ్జి విడాకులకు ఆమోదం తెలిపినట్టు తెలిసింది. ధనశ్రీ భరణంగా రూ.60 కోట్లు డిమాండ్ చేసినట్టు వార్తలు వినిపించాయి. ఈ వార్తలపై స్పందించిన ధనశ్రీ లాయర్.. న్యాయపరమైన ప్రక్రియపై అప్పుడే మాట్లాడడం సరికాదని.. ప్రస్తుతం ఈ వ్యవహారం కోర్టు పరిధిలో ఉందన్నారు. కథనాలు రాసేముందు వాస్తవాలు తెలుసుకోవాలని.. తప్పుడు సమాచారం వ్యాప్తి చేయకూడదని అన్నారు.

## ఘనంగా శ్రీశ్రీశ్రీ ఆది జగద్గురు రేణుక ఆచార్యుల జయంతి వేడుకలు

సంగారెడ్డి , మార్చ్ 12, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి: జిల్లావీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని పోతిరెడ్డిపల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలో గల శ్రీ సీతారామ శ్రీ శివ ఆంజనేయ క్షేత్రంలో శ్రీశ్రీశ్రీ ఆది జగద్గురు రేణుక ఆచార్యుల జయంతి వేడుకల



బుధవారం ఘనంగా నిర్వహించారు. శ్రీ శ్రీ శ్రీ రేణుక ఆచార్యుల చిత్రపటానికి వేదమంత్రాలతో పూజలు నిర్వహించి , పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు . ఈ సందర్భంగా జిల్లా లింగబలిజ సమాజం ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్ పాటిల్ మాట్లాడుతూ శివజీవైక్యమును బోధించే విద్యలో రమించేవారు వీరశైవులు అన్నారు. లిప్రవర్త్యామి భవి త్రుంశ్చ శృణు తజ్జన వక్రమం శ్రీ మద్రేవణ సిద్ధస్య కొల్లిపాకి పురొత్తమే సోమేశ్వర లింగాజ్జ నన మావాస: కదళిపురే.లి ప్రతి ఒక్కరూ తమ ఇంట్లో లివీరశైవ ధర్మ గ్రంథం సిద్ధాంత శిఖామణి ఉండాలని అలాగే ప్రతి రోజూ పారాయణం చేయాలని, అలాగే తమ వ్యాపార సముదాయాల్లో వీరశైవ ధర్మ అది గురువు రేణుకా చార్య చిత్ర పటం ఉండాలని అందరినీ సవినయంగా కోరుతున్నాం. అలాగే ప్రతి గ్రామంలో రేణుకా చార్య జయంతి వేడుకలు జరుపుకోవాలని మరియు రాష్ట్ర ప్రభుత్వం కూడా అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర సంఘం ద్వారా కోరుతున్నా%శీ% అన్నారు. ఆది గురువులు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని , సనాతన ధర్మాన్ని నిలబెట్టుకోవాలని ఆయన అందరినీ కోరారు. వీరశైవుడంటే వీరత్వానికి ప్రతీక అన్నారు, సమాజంలో వీరశైవ ధర్మానికి ఒక ప్రత్యేకతా ఉందనేనా గుర్తు చేశారు . ఈ కార్యక్రమంలో జిల్లా లింగ బలిజ సమాజం గౌరవ అధ్యక్షులు ధనుంజయ, జిల్లా కోశాధికారి గోవు రాజు, నాయకులు రామప్ప , అశోక్ బాబు , సంగం ఉప కోశాధికారి శివకుమార్, ఉపాధ్యక్షులు రాజేశ్వర స్వామి, అశోక్ రాజు, సంగీ శెట్టి , మరియు గౌరవ సలహాదారులు ఎన్ శివకుమార్ , అడ్వకేటగారు మల్లేశం, సలహాదారులు చంద్రశేఖర్ శెట్టి మల్లికార్జున్ ప్రభు లింగం కార్యదర్శులు గౌలిశ్వర్ అమర్నాథ్, సదాశివుడు , మహిళా కమిటీ ప్రధాన కార్యదర్శి వినీత, ఉపాధ్యక్షురాలు వీరమణి, శారద మరియు పరమేశ్వరయ్య స్వామి తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి సీఎం ఆర్ ఎఫ్ చెక్కు అందజేత,,

### నర్సాపూర్ శాసనసభ్యులు వాకిటి సునీత లక్ష్మారెడ్డి

శివ్వంపేట ప్రజాజ్యోతి మార్చ్ 12: ముఖ్యమంత్రి సహాయనిది నిరుపేద కుటుంబాలకు ఎంతగానో ఉపయోగపడుతుందని,అదేవిధంగా వారి సంక్షేమం కోసం వరంగా నిలుస్తుందని నర్సాపూర్ శాసనసభ్యురాలు వాకిటి సునీత లక్ష్మారెడ్డి అన్నారు.మెదక్ జిల్లా శివ్వంపేట



మండలం పిల్లుట్ల గ్రామానికి చెందిన దాసరి భూమయ్య అనారోగ్యంతో నిమ్స్ ఆసుపత్రిలో చేరడం జరిగింది.ఈ విషయాన్ని నాయకులు గ్రామస్తులు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది.వెంటనే స్పందించిన సునీత లక్ష్మారెడ్డి ప్రత్యేకంగా కృషిచేసి వైద్య ఖర్చుల నిమిత్తం మంజూరైన రెండు లక్షల రూపాయల ఎల్ఓసి చెక్కును కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు గ్రామస్తులు బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చింత స్వామి,రిపోర్టర్ ముంద్రాతి బాలేష్,భర్మ స్వామి దేవాలయం చైర్మన్ పిల్లి శివకుమార్,బుర్ర పోచ గౌడ్,బోన్ పుల్లయ్య,జనుముల గణేష్,కుమ్మరి సురేష్,సంద్ర సత్యనారాయణ,చింత శ్రీకాంత్,తదితరులు ఉన్నారు.

## ఆపరేషన్ సక్సెస్

### సురక్షితంగా 300 మంది బందీలు
### 33మంది ట్రైన్ హైజాకర్లు హతం
### ట్రైన్ హైజాక్‌పై పాక్ ఆర్మీ వెల్లడి

లాహోర్,మార్చి12(ప్రజాజ్యోతి): ప్రయాణికుల రైలును హైజాక్ చేసిన వేర్పాటువాదులు అందరినీ హతమార్చినట్లు పాక్ ఆర్మీ జనరల్ అహ్మద్ షరీఫ్ తెలిపారు. బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్‌పీ) చెరలోని 300 మందికి పైగా బందీలను రక్షించి, ఆపరేషన్‌ను విజయవంతంగా పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. తమ సైనికదళాలు మొత్తం 33 మంది బీఎల్‌పీ మిలిటెంట్లను హతమార్చినట్లు పాక్ ఆర్మీ జనరల్ తెలిపారు. అయితే వేర్పాటువాదుల చెరలోని 21 మంది ప్రయాణికులు సహా, నలుగురు పాక్ సైనికులు కూడా మృతి చెందినట్లు పేర్కొన్నారు. వేర్పాటువాదులు మంగళవారం నైరుతి బలూచిస్థాన్ ప్రావిన్స్‌లోని మారుమూల ప్రాంతంలోని ఒక సొరంగం వద్ద ప్రయాణికుల రైలుపై దాడి చేశారు. కొందరు ప్రయాణికులను వారు చంపేశారు. మహిళలు, పిల్లలు, వృద్ధులను వారే వదిలేశారు. మిగతా వాళ్లను తమ వద్ద బందీలుగా ఉంచుకున్నారు. జైలులో ఉన్న సంస్థకు చెందిన వేర్పాటువాదులను విడుదల చేయడానికి అంగీకరిస్తే, తమ దగ్గరున్న ప్రయాణికులను విడుదల చేయడానికి సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. అయితే ఈ డిమాండ్లను తిరస్కరించిన పాక్ ప్రభుత్వం, సైన్యాన్ని రంగంలోకి దింపింది. అయితే ఆత్మాహుతి జాకెట్లను ధరించి వేర్పాటువాదులు బందీల చుట్టూ పహారా కాస్తున్నట్లు, కనుక రెస్క్యూ ఆపరేషన్‌కు విఘాతం కలుగుతోందని ఇంతకు ముందు వార్తలు వచ్చాయి. అయితే తాజాగా ఈ ఆపరేషన్ పూర్తయ్యిందని పాక్ అధికారులు ప్రకటించారు.



## వృద్ధులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన స్ఫూర్తి ఫౌండేషన్

కల్లూరు మార్చి12(ప్రజా జ్యోతి): పట్టణంలో స్ఫూర్తి ఫౌండేషన్ కార్యాలయం నందు ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో వృద్ధులు,ఒంటరి మహిళలైన 21 కుటుంబాలకు కల్లూరు ఆర్డీవో రాజేంద్ర గౌడ్ చేతుల మీదుగా నిత్యావసర సరుకులను అందించటం జరిగింది. ఈ



సందర్భంగా ఆర్డిఓ మాట్లాడుతూ ఎక్కడో అమెరికా దేశంలో ఉంటున్న ఎన్నారై ద్వారా ఇక్కడ ఎలాంటి పరిచయం లేని వ్యక్తులకు ఇంతటి గొప్ప సహాయాన్ని స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధులు ద్వారా అందిచటం నిజంగా చాలా గొప్ప విషయమని, ప్రకృతి మనకు ఏమి ఆశించకుండా స్వచ్ఛమైన గాలి,నీరు ఎలా ఇస్తుందో అలాగే మనము కూడా సమాజానికి ఎంతో కొంత సహాయం చేయాలి అది మనిషిగా మన బాధ్యత అని ప్రతిఒక్కరు భావించాలి.ఎలాంటి పరిచయం లేనటువంటి కల్లూరు ప్రాంత పేద విద్యార్థులు మెడిసిన్,బీటెక్, ఫార్మసీ,నర్సింగ్ చదువుకునే వారికి సుమారు 36 లక్షలు ఆర్థిక సహాయం అందించటం చాలా గొప్ప విషయం.అందులో బాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం,దుప్పట్లు పంపిణీ,ఎంపీపీఎస్ స్కూల్ కి సాయంత్రం స్నాక్స్ లాంటి మంచి కార్యక్రమానికి పిలిచినందుకు నాకు చాలా ఆనందంగా ఉందన్నారు.పేద వారికి నావంతు పనిగా అర్హులుకు పెన్షన్,ఇంకా



ఏదైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తెస్తే వెంటనే సమస్యను పరిస్కరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధి వరక రామారావు మాట్లాడుతూ సమస్య అని వచ్చిన విద్యార్థులు అర్జీలు పెట్టిన అందరికి వెంటనే ఆర్థిక సహాయం అందించిన స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ ఉయ్యూరి శ్రీవ్యాల్ కి సభాముఖ%శీ%గా కృతజ్ఞతలు తెలియచేసారు.ఈ కార్యక్రమాలు జరగటానికి సహకరించిన వాలంటీర్లను,కళాశాలలో వంట చేసిన వారిని ఆర్డీవో సమక్షంలో శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ జెఎల్ ఉబ్బన నాగరాజు,పసుపులేటి వీర రాఘవయ్య, ఫౌండేషన్ వాలంటీర్లు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి సహకారంతో కోదాడ పశువుల సంత అభివృద్ధికి పాలకవర్గం కృషి

### ఇక నుండి గురువారం గొర్రెల సంత నిర్వహణ
### సంతకు పూర్వవైభవానికి కృషి
### ఇక ప్రతి గురువారం గొర్రెలు మేకల సంత
### ఉమ్మడి రాష్ట్రంలో మాదిరిగా సంతకు వైభవం తెచ్చేందుకు కృషి
### కోదాడ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఏపూరి తిరుపతమ్మ సుదీర్

కోదాడ టౌన్, మార్చి 12 ( ప్రజా జ్యోతి): కోదాడ,మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి సహకారంతో కోదాడ పశువుల సంతకు పూర్వవైభవం తెస్తామని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఏపూరి తిరుపతమ్మ సుదీర్ అన్నారు.బుధవారం కోదాడ వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో పాలకవర్గ సమావేశం నిర్వహించి మాట్లాడారు.మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి సూచనతో సంత అభివృద్ధి కోసం మిర్యాలగూడెం,సూర్యాపేట,నేరేడుచర్ల సంతలను పరిశీలించి వచ్చినట్లు పేర్కొన్నారు.అక్కడ సంతలలో జరుగుతున్న తీరును ఇక్కడ అనుసరించాల్సినటువంటి కార్యక్రమాలను గురించి చర్చించారు రైతుల సౌకర్యం కోసం శని,ఆదివారాలతో పాటు ఇక ప్రతి గురువారం గొర్రెల సంత ఉంటుందని రైతులు వ్యాపారస్తులు ఉపయోగించుకోవాలని తెలిపారు.సంతలో మౌలిక వసతులు తాగునీరు పాటు పలు సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు.ఉమ్మడి రాష్ట్రంలో మాదిరిగా కోదాడ పశువుల సంత మళ్లీ రాష్ట్రంలో



అగ్రస్థానంలో నిలపటానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని చైర్ పర్సన్ కోరారు.రైతులు వ్యాపారస్తులు కొనుగోలుదారులు అమ్మకాదారులు సంతలోనే నిర్భయంగా వ్యాపారాలు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ షేక్ బషీర్,సెక్రటరీ రాహుల్,డైరెక్టర్లు. వీరబాబు,సూర్యం,మల్లువెంకటరెడ్డి, శ్రీను ,శ్రీనివాస్, వెంకటేశ్వర్లు,అమర్సింగ్ ,మణెమ్మ ,అభిరామ్, నర్సిరెడ్డి,సెక్రటరీ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీభవన్‌లో ప్రెస్‌మీట్‌లా గవర్నర్ ప్రసంగం

హైదరాబాద్,మార్చి12(ప్రజాజ్యోతి): గాంధీ భవన్‌లో కాంగ్రెస్ కార్యకర్తల ప్రెస్‌మీట్‌లా గవర్నర్ ప్రసంగం ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ల కల్వకుంట్ల తారకరామారావు విమర్శించారు. గవర్నర్ ప్రసంగం అనంతరం శాసనసభ మీడియా పాయింట్‌లో విలేకరులతో మాట్లాడారు. ప్రజలకు ఇచ్చిన 420 హామీలు ఈ ప్రభుత్వం, ఆరు గ్యారంటీల గురించి ఏమైనా కొత్త విషయాలు చెబుతారేమోనని అనుకున్నామన్నారు. 'గత 15నెలల పేలవమైన, అట్టర్ఎ÷–లాప్ పరిపాలన గురించి ప్రాయశ్చిత్తం చేసుకునేవిధంగా గవర్నర్ ప్రసంగం ఉంటుందని భావించాం. ఇది గవర్నర్ ప్రసంగం లేదు. ఒకమాటలో చెప్పాలంటే గాంధీ భవన్‌లో కాంగ్రెస్ కార్యకర్తల ప్రెస్‌మీట్‌లా ఉంది తప్పా.. గవర్నర్ ప్రసంగంలా లేదు. గవర్నర్ నోటి వెంట ఒకటికాదు రెండు చాలా అబద్దాలు చెప్పించారు. గవర్నర్ నోటివెంట అసత్యాలు పలకాల్సి రావడంపై బాధపడుతున్నాం. కాంగ్రెస్ సర్కారు ఘోర వైఫల్యం వల్ల ఈ రోజు రాష్ట్రంలో రైతాంగం ఆందోళనలో ఉందని కేటీఆర్ తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడికక్కడ పంటలు ఎండిపోతున్నయ్. ఇప్పటికే 480 పైచీలుకు రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. కనీసం ఒక మాట రైతులకు స్వాంతన చేకూర్చే, ఉపశమనం, భరోసా ఇచ్చేమాట గవర్నర్ నోటినుంచి వస్తుందేమోననని ఆశించాం. పంటలు ఎండిపోకుండా కాపాడుతాం. పంటలకు నీరు ఇస్తాం. బుద్ధి తెచ్చుకున్నాం. ఇకనైనా బుద్ధితో మెదులుతామని చెప్పి ఒక్క మాట చెబుతారని అనుకున్నాం. వారి నోటివెంట ఒక్క మాట రాలేదు. అసలు ఈ రోజు వరకు రాష్ట్రంలోని ఏ గ్రామంలో కూడా 25శాతం నుంచి 30శాతానికి మించి రుణమాఫీ జరుగలేదు. దీనిపై పోయిన శాసనసభలో ప్రభుత్వాన్ని అడిగినం. సీఎం సొంత ఊరికి పోదామా? సొంత నియోజకర్గానికి పోదామా? ప్లేస్, సమయం మీ ఇష్టం.. ఊరు మీష్టం అని చెప్పాం. ఒక ఊరిలో వందశాతం రుణమాఫీ జరిగితే మేం అందరం రాజీనామా చేస్తామని చెప్పాం. కానీ, మళ్లీ ఈ రోజు గవర్నర్ నోటివెంట రుణమాఫీ అయిపోయింది.. లక్షలాది మంది రైతులు సంతోషంగా ఉన్నరని గవర్నర్‌తో అబద్దాలు చెప్పించి.. గవర్నర్ స్థాయిని సైతం దిగజార్చి మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం తన భ్రష్టత్వాన్ని, నీచత్వాన్ని బయటపెట్టుకుంది' అంటూ కేటీఆర్ మండిపడ్డారు. పెట్టుబడి సాయం అందని రైతులు, రుణమాఫీ కాక.. కేసీఆర్ హయాంలో ఉన్న రైతుబంధును సైతం కనీసం అమలు చేసే పరిస్థితి లేక ఆగమాగమైపోతుంటే.. రైతుబంధు మొత్తం అందింది.. అది మాత్రమే కాకుండా రైతు కూలీలకు సహాయం చేస్తున్నామని గవర్నర్ నోటి వెంట అబద్దాలు చెప్పించడమంటే గవర్నర్‌కు కూడా అవమానం. గవర్నర్ దీన్ని గుర్తించాలి. సాగునీటి సంక్షోభం రోజురోజుకు తీవ్రమవుతుంది. కేసీఆర్‌పై ద్వేషంతో, బీఆర్ఎస్‌పై గుడ్డి కోపంతో మేడిగడ్డకు మరమ్మతులు చేయకుండా 15నెలలు ఎండపెట్టడం వల్ల గోదావరి పరీవాహక ప్రాంతంలో ఎండిపోతున్న ప్రతి ఎకరా పంటకు బాధ్యత తీసుకోవాల్సింది రేవంత్‌రెడ్డి అనే ఈ ముఖ్యమంత్రి. రేవంత్‌రెడ్డి అనే చేతగాని ముఖ్యమంత్రి వల్ల రాష్ట్రంలో లక్షలాది ఎకరాల్లో పంటలు ఎండుతున్నాయి. పంట ఎండిపోయి



రైతులు అవస్థలుపడుతున్న రైతులు.. పంటలకు నిప్పుపెట్టుకుంటున్నరు రైతులు, పొలాల్లో గొర్రెలు మేకలను మేపుతున్న రైతులు గవర్నర్ ప్రసంగం నుంచి ఒక్క మాట కోసం ఇవాళ ఎదురుచూశారు. మేం పంటలు ఎండిపోకుండా కాపాడుతాం.. మేం ఉన్నాం.. ఈ ప్రభుత్వం మీకు భరోసా ఇస్తుంది. మేడిగడ్డను రిపేర్ చేస్తాం. ఇన్నిరోజులు కేసీఆర్‌పై కోపంతో తప్పు చేశామని ప్రాయశ్చిత్తం చేసుకుంటరనుకున్నామని.. కానీ, ఆ సోయి ఈ ప్రభుత్వానికి లేదు. కనీసం ఒక మాట మాత్రంగా కూడా ఎండుతున్న పంటలు, సాగునీటి సంక్షోభం.. 480 మంది రైతుల ఆత్మహత్యలపై ఒక్కమాట మాట్లాడకపోవడం అంటే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రాధాన్యతలు ఎట్ల ఉన్నయో దీన్ని బట్టే తెలుసుకోవచ్చని అంటూ కేటీఆర్ విమర్శించారు.

## వైభవంగా శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి కల్యాణం

- ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కడియం శ్రీహరి
- స్వామి వారి ప్రశస్త్యాన్ని రాష్ట్రమంతా విస్తరణకు కృషి
- ఆలయ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు నా భాద్యత
- ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి, మార్చి 12 ( ప్రజాజ్యోతి ) : చిల్పూర్ మండల కేంద్రంలోని చిల్పూర్ గుట్ట శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామి వారి కల్యాణ మహోత్సవానికి బుధవారం మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, చిల్పూర్ గుట్ట దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు లు ఎమ్మెల్యే కడియం శ్రీహరి కి పూర్ణ కుంభంతో, మంగళ వాయిద్యాలతో స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే స్వామి వారి కల్యాణ వేడుకను విక్షించారు. ఆలయ అర్చకులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీర్వచనలు అందజేశారు. తదనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ





చిల్పూర్ శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి వారి ప్రశస్త్యాన్ని రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఆలయ అభివృద్ధికి అవసరమైన నిధులు తీసుకువచ్చి ఆలయాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు సుఖ శాంతులతో ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, ఈవో లక్ష్మి ప్రసన్న, మండల ప్రజా ప్రతినిధులు గద్ద మీది సురేష్, జూలుకుంట్ల శిరీష్ రెడ్డి, మామిడాల లింగా రెడ్డి, నాయకులు, భక్తులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీకార సుంకాలకు సిద్ధమైన ఈయూ

### ఉక్కు, అల్యూమినియం దిగుమతులపై సుంకాలు
### 25శాతం సుంకాలు అమలుకు నిర్ణయం

న్యూఢిల్లీ,మార్చి12(ప్రజాజ్యోతి): అమెరికా ఉక్కు, అల్యూమినియం దిగుమతులపై ట్రంప్ విధించిన 25 శాతం సుంకాలు అమల్లోకి రావడం వల్ల ప్రపంచవ్యాప్తంగా వాణిజ్య యుద్ధం మరింత ముదిరింది. అమెరికాపై ప్రతీకార సుంకాలు విధిస్తున్నట్లు ఐరోపా సమాఖ్య ప్రకటించింది. అన్ని ప్రత్యామ్నాయాలను పరిశీలిస్తున్నట్లు బ్రిటన్ కూడా పేర్కొంది. ట్రంప్ నిర్ణయాన్ని తప్పుబట్టిన ఆస్ట్రేలియా ప్రతీకార సుంకాలు మాత్రం విధించబోమని తెలిపింది. మరోవైపు వాణిజ్య ఒప్పందంపై అమెరికాతో కెనడా చర్చలు జరుపుతోంది. అమెరికా టారిఫ్‌ల విషయంలో ఐరోపా సమాఖ్య తీవ్రంగా తీవ్రంగా స్పందించింది. 28.3 బిలియన్ డాలర్ల విలువైన అమెరికా ఉత్పత్తులపై సుంకాలు విధిస్తున్నట్లు ఈయూ ప్రకటించింది. అమెరికా పారిశ్రామిక, వ్యవసాయ ఉత్పత్తులపై సుంకాలు ఏప్రిల్ 1వ తేదీన అమల్లోకి వస్తాయని ఐరోపా కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్‌డెర్ లెయెన్ తెలిపారు. ట్రంప్ టారిఫ్ నిర్ణయాల వల్ల ఐరోపా, అమెరికాలో ఉద్యోగాలు ప్రమాదంలో పడతాయని, ధరలు పెరుగుతాయని అన్నారు. వ్యాపారాలు, వినియోగదారులపై ఇవి చెడు ప్రభావం చూపుతాయని, ఆర్థిక వ్యవస్థను అనిశ్చితిలోకి నెడుతుందని పేర్కొన్నారు. ఈయూలో ఉక్కు ఉత్పత్తిదారులకు అమెరికా రెండో అతిపెద్ద ఎగమతి మార్కెట్‌గా ఉంది. ఐరోపా సమాఖ్య స్టీల్ ఉత్పత్తుల్లో 16 శాతం అమెరికాకు వెళ్తున్నాయి. ట్రంప్ విధించిన టారిఫ్‌ల వల్ల ఐరోపా స్టీల్ పరిశ్రమ పరిస్థితి మరింత దిగజారుతుందని, 37 లక్షల టన్నుల స్టీల్ ఎగుమతులు నష్టపోతామని ఈయూ ఆందోళన చెందుతోంది. ఉక్కు, అల్యూమినియం సుంకాల విషయంలో అమెరికా తీసుకున్న నిర్ణయంపై ఆస్ట్రేలియా నిరాశ వ్యక్తం చేసింది. ఇది పూర్తిగా అన్యాయమని ఆ దేశ ప్రధాని ఆంటోనీ ఆల్బనీస్ వ్యాఖ్యనించారు. అయితే తాము మాత్రం ప్రతీకార సుంకాలు విధించమని వెల్లడించారు. అదే సమయంలో అమెరికా నుంచి మినహాయింపులు పొందేందుకు ప్రయత్నిస్తానని పేర్కొన్నారు. అమెరికా టారిఫ్‌లను తప్పుబట్టిన బ్రిటన్, అన్ని ప్రత్యామ్నాయాలను పరిశీలిస్తున్నట్లు తెలిపింది.

## తెలంగాణలో మండే కాలం

### ఎండల తీవ్రత పెరుగుతోంది
### వాతావరణశాఖ హెచ్చరిక

హైదరాబాద్,మార్చి12(ప్రజాజ్యోతి): మార్చి 13 నుంచి తెలంగాణలో ఎండలు కాక పుట్టించనున్నాయని వాతావరణశాఖ హెచ్చరించింది. వేడి గాలులతో, వడగాల్పులతో వాతావరణం మార్చిలోనే మే నెల ఎండలను తలపించనుంది. హైదరాబాద్ నగరంలో పగటి పూట ఉష్ణోగ్రతలు 39 డిగ్రీల నుంచి 41 డిగ్రీల వరకూ నమోదు కానున్నాయి. హైదరాబాద్, మేడ్చల్, రంగారెడ్డి, యాదాద్రి, మెదక్, సిద్దిపేట్, సిరిసిల్ల, కామారెడ్డి, జనగామ, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 39 డిగ్రీల నుంచి 41 డిగ్రీల వరకూ నమోదు కానుంది. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, నిజామాబాద్, నిర్మల్, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నారాయణ్ పేట్, వనపర్తి, గద్వాల్ జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 41 డిగ్రీల నుంచి 43 డిగ్రీల సెల్సియస్ వరకూ నమోదవుతుందని వాతావరణ శాఖ వర్గాలు తెలిపాయి. ఇప్పటికే ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఎండలు మండుతున్నాయి. వేసవికాలం ప్రారంభమైన మొదట్లోనే టెంపరేచర్ 40 డిగ్రీలకు చేరువలో ఉంది. మరో రెండు నెలలు వేసవి కాలం ఉండడంతో ప్రస్తుత ఉష్ణోగతలను చూసి ప్రజలు బెంబేలెత్తుతున్నారు. గతేడాదితో పోలిస్తే ఈసారి ఎండలు ఎక్కువగా ఉంటాయని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. గత మూడునాలుగు రోజుల నుంచి సూర్యాపేట జిల్లాలో నాలుగు ప్రాంతాల్లో 38 డిగ్రీలకు పైగా, 10 ప్రాంతాల్లో 37 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మరోవైపు వర్షాభావ పరిస్థితుల కారణంగా బోరుబావుల్లో నీరు తగ్గిపోయి పంటలు ఎండిపోతున్నాయి. ఏప్రిల్, మే నెలల్లో సాధారణంగా 35 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతాయి. కానీ మార్చి రెండో వారంలోనే 35 డిగ్రీలకు చేరుకొని ఆ తర్వాత 40కి అటు ఇటుగా నమోదవుతుంది. ఉమ్మడి నల్గొండ
జిల్లాలో మార్చి 4న 39.9 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. అంతకుముందు వారం రోజులుగా సాధారణ ఉష్ణోగ్రతలు ఉన్నాయి. ఈనెల 1న 33 డిగ్రీలు, 2న 35 డిగ్రీలు, 3న మరో రెండు డిగ్రీలు పెరిగి 37కు చేరింది. ఈనెల 4న ఏకంగా 39.9 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. బుధవారం నాలుగు మండలాల్లో 38.03 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. ఈ ఎండాలను చూస్తున్న జనం రానున్న రోజుల్లో ఎలా ఉంటుందోనని భయపడుతున్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist. Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com